నిజాలు నిర్భయంగా చెప్పే
# చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

**మంచిమాట**
సేవకుడిగా ఉండడం
నేర్చుకుంటేనే నాయకుడయ్యే
యోగ్యత లభిస్తుంది.

**విలేకరులు కావలెను**
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 04 ఆదివారం, జనవరి 04, 2026 , పేజీలు - 12 వెల : 2/-

# కొండగట్టు అంజన్న..
# నా ప్రాణదాత



- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన

**జగిత్యాల,జనవరి 03 :** కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నా మంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా మిగతా2లో...

# కృష్ణానది ప్రాజెక్టులపై
# ప్రజలకు వాస్తవాలు తెలియాలి

**సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్**
**సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ..?**
**పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి**
**శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్**



**హైదరాబాద్,జనవరి 03 :** కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మిగతా2లో...



# ఛత్తీస్‌గడ్‌లో
# మరో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం**

**రాయపూర్,జనవరి 03 :** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మిగతా2లో...

# బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల
# జలదోపిడీ

**శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు**
**రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి**
**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్**
**చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్**
**కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్,జనవరి 03 :** బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మిగతా2లో...



# అర్హులందరికీ
# ఇందిరమ్మ ఇళ్లు

- గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,జనవరి 03 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. మిగతా2లో...

# పేదలకు అండగా నిలవడమే
# సర్కార్ లక్ష్యం


- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి



**హైదరాబాద్,జనవరి 03 :** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు మిగతా2లో...

# ఆనాడు విపక్షంలో అన్నదేమిా..
# ఇప్పుడు చేస్తున్నదేమిటి..?

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా..?**
**నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు**



**హైదరాబాద్,జనవరి 03 :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నిం చారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. మిగతా2లో...

# మావోయిస్ట్ అగ్రనేత
# బర్సే సుక్కా లొంగుబాటు

**ఆయుధాలు,**
**డబ్బును అప్పగించిన మావోయిస్టులు**
**డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాట**



**హైదరాబాద్,03 :** మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనే తలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగా ణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది మిగతా2లో...





# హైదరాబాద్‌లో
# డ్రగ్స్ కలకలం

**- ఏపీ బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్**

**హైదరాబాద్ 03 :** - డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్ కావడం సంచలనం సృష్టిస్తోంది. కడప జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డిని తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకుంటుండగా అతడు పట్టుబడినట్లు మిగతా2లో...

# కూనంనేనివి దివాళాకోరు
# రాజకీయం

- మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు
- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,జనవరి 03 :** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళా కోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై, దేశాభి వృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ మిగతా2లో...

# బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

(మొదటి పేజీ తరువాయి)

బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో డ్రగ్స్ పార్టీ జరుగుతోందన్న సమాచారంతో తెలంగాణ పోలీసుల ప్రత్యేక విభాగమైన 'ఈగల్ టీం' ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటుండగా పట్టుబడినట్లు సమాచారం. వెంటనే అతనికి అక్కడికక్కడే డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు చేయగా, ఫలితం పాజిటివ్‌గా వచ్చింది. దీంతో పోలీసులు సుధీర్ రెడ్డిని అరెస్ట్ చేశారు.అరెస్ట్ అనంతరం అతడిని నార్సింగి పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తోంది. సుధీర్ రెడ్డిని డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సుధీర్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో ఆయన టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

# ఆనాడు విపక్షంలో అన్నదేమిా.. ఇప్పుడు చేస్తున్నదేమిటి..?

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీా రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మం జూరు చేశామని అన్నారు గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నా యని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌర వానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్‌ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెఁ, యూఎస్‌ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు.

హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

# సేంద్రియ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం: మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జనవరి 03 :** రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయానికి సముచిత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. మండలిలో ఆయన ప్రశ్నరలకు సమాధానం ఇస్తూ..కేంద్రం సైతం ఈ సేద్యాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు తీసుకొచ్చిందని.. అయితే, గత భారాస సర్కారు హయాంలో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల తెలంగాణలో సేంద్రియ సాగు సరిగా జరగలేదన్నారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం కింద గత సంవత్సరం రూ.95 కోట్లు చెల్లించామని, ఈ సారి పరిహారాన్ని త్వరలో రైతుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో యాప్ ద్వారా రైతులందరికీ యూరియా సక్రమంగా అందుతోందని తుమ్మల వివరించారు. యాప్ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోళ్లు విజయవంతమయ్యాయని, అదే తరహాలో యూరియాకూ యాప్ తెచ్చామన్నారు. భారాస సభ్యులు దాసోజు శ్రవణ్‌కుమార్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు బదులిచ్చారు.

# తిరుమల తిరుపతి దేవస్థానానికి 23 లక్షల విరాళం

- సేవా కార్యక్రమాలకు ఉదారతను చాటుకున్న రేండ్ల సనత్ కుమార్
- టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడికి చెక్కులు అందజేత



చర్చ: రామ గిరి:మంథని నియోజకవర్గానికి చెందిన ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు రేండ్ల సనత్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉదారమైన విరాళం అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కల్వచెర్ల గ్రామ వాస్తవ్యుడైన ఆయన ఇటీవల తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో విశేష విరాళాన్ని సమర్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలో పనిచేస్తున్న ఎస్వీ ప్రాణదాత ట్రస్ట్‌కు 11 లక్షల 50 వేల రూపాయలు, అలాగే పక్షుల సంరక్షణ కోసం ఏర్పాటైన బర్డ్ ట్రస్ట్‌కు మరో 11 లక్షల 50 వేల రూపాయల చొప్పున మొత్తం 23 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ చెక్కులను తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో దేవస్థానాల చైర్మన్ బీ ఆర్ నాయుడుకు స్వయంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థాన వర్గాలు స్పందిస్తూ, ప్రాణదాత ట్రస్ట్ ద్వారా పేదలకు వైద్య సేవలు, అత్యవసర చికిత్సలు అందిస్తున్నామని, బర్డ్ ట్రస్ట్ ద్వారా ప్రకృతి సంరక్షణ, పక్షుల పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ ట్రస్టులకు అందిన విరాళాలు సేవా కార్యక్రమాల విస్తరణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.సామాజిక బాధ్యతను గుర్తించి, ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని మిళితం చేస్తూ రేండ్ల సనత్ కుమార్ చేసిన ఈ విరాళం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది. వ్యాపార రంగంలో తనకున్న స్థిరమైన స్థానాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలనే ఆయన ఆలోచన యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానాల సేవా కార్యక్రమాలకు ఇలాంటి సహకారం మరింత బలం చేకూరుస్తు ందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కూనంనేని సాంబశివ రావు చేసిన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



చర్చ , ఖమ్మం :నిన్న కూనంనేని సాంబశివ రావు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యమైనవి, అనుచితమైనవి మరియు రాజకీయ నిరాశను స్పష్టంగా ప్రతిబింబించేవిగా ఉన్నాయని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేసిన నాయకుడిగా, అలాగే ఆయన ప్రాతినిధ్యం వహించే అసెంబ్లీ నియోజకవర్గం ఈ పార్లమెంటు పరిధిలోనే ఉన్న నేపథ్యంలో, ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కృతికి పూర్తిగా విరుద్ధమని స్పష్టంగా చెబుతున్నాను.ఈ వ్యాఖ్యలు ఒక సిద్ధాంతపరమైన విమర్శ కాదు ఇవి పూర్తిగా రాజకీయ నిరాశ నుంచి వచ్చిన ఆవేదన మాత్రమే.గత పదేళ్లుగా దేశాన్ని అభివృద్ధి, స్థిరత్వం, భద్రత వైపు నడిపిస్తున్న గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతున్న నేపథ్యంలో, కొన్ని రాజకీయ శక్తులు తమ అసహనాన్ని ఈ విధమైన వ్యాఖ్యల ద్వారా వ్యక్తపరుస్తున్నాయి.
అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా జీ నాయకత్వంలో దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన, విజయవంతమైన చర్యలు ం ముఖ్యంగా ఇటీవల జరిగిన కీలక భద్రతా ఆపరేషన్లు దేశ శత్రువులకు గట్టి హెచ్చరికగా నిలిచాయి. ఈ విజయాలు కొంతమందిలో తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి.వాదనలు తీరిపోయినప్పుడు దూషణలకు దిగుతారు.ద్ధాంతాలు విఫలమైనప్పుడు వ్యక్తిగత వ్యాఖ్యలకు పాల్పడతారు.రాజకీయ ప్రాధాన్యత తగ్గినప్పుడు సంచలనాలకు ప్రయత్నిస్తారు.తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులు. అభివృద్ధి కోసం పనిచేసే పాలన ఏదో, నిరాశతో నెగెటివిటీని వ్యాప్తి చేసే రాజకీయాలు ఏవో ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు.
కూనంనేని సాంబశివ రావు గారు తమ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, ప్రజాజీవితంలో ఉన్న నాయకులు మాటల పట్ల ఎంత బాధ్యత వహించాలో ఆలోచించాలని నేను కోరుతున్నాను.ఈ రోజు భారత్ ఐక్యత, ధైర్యం, స్పష్టమైన నాయకత్వంతో ముందుకు సాగుతోంది. నిరాశతో చేసిన వ్యాఖ్యలు దేశ ప్రగతిని ఏమాత్రం ఆపలేవు.
ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టంగా వెలువడింది ం అభివృద్ధి, భద్రత, స్థిరత్వం వైపే.
వినోద్ రావు తాండ్ర.బీజేపీ రాష్ట్ర నాయకులు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



చర్చ భద్రాద్రి కొత్తగూడెం :దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతీ ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,భూక్యా కవిత,నీలా,ఇస్లావత్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# అకిట్స్ లో దేవగుడి మూవీ టీమ్ సందడి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్ మండలంలోని వేపల గడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం నాడు దేవగుడి మూవీ టీం సందడి చేశారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో హీరోయిన్లు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నృత్యం చేస్తూ వారిని అలరించారు ఈ సందర్భంగా సినిమా నిర్మాత,దర్శకులు బెల్లం రామకృషారెడ్డి మాట్లాడుతూ ఈ సినిమాను దేవగుడి గ్రామంలో జరిగిన ఒక యదార్ధ సంఘటన ఆధారంగా నిర్మించామని అన్నారు. షూటింగ్ మొత్తం దేవగుడి గ్రామంలోని తీశామన్నారు .హీరో హీరోయిన్లు ఇద్దరు నూతనంగా పరిచయం అవుతున్నారని తెలిపారు. హీరో అభినవ్ శౌర్య, హీరోయిన్ అనుశ్రీ మాట్లాడుతూ ఇష్టమైన సినిమా రంగంలో రాణించేందుకు మొదటి అవకాశం కోసం ఎంతగానో ప్రయత్నించామని మేము పడ్డ కష్టానికిఈ సినిమా ద్వారా తమకు మంచి అవకాశం లభించిందని తెలిపారు. సినిమా మీరు ఊహించిన దాని కంటే చాలా అదుతేంగా ఉంటుందని గత పది సంవత్సరాలు ఇటువంటి సినిమా చూసి ఉండరని మీ కళాశాల విద్యార్థులు మాకు కొత్త ఉత్సాహాన్ని అందించారన్నారు. ప్రతి ఒక్కరు ఈ సినిమాని వీక్షించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్, ఒక పాటను రిలీజ్ చేశారు. మూవీ టీంని కాలేజీ యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్
దోసపాటి వెంకటేశ్వరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య,బాబురావు, లక్పతి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ ఓ డి లు రవి కిరణ్ ,కృషమోహన్, కృష, వెంకటేశ్వరరావు ,వినోద్, సుజాత
తదితరులు పాల్గొన్నారు

# త్యాగాలకు చిరునామా భారత కమ్యూనిస్టు పార్టీ

- 100వసంతాలబహిరంగ సభను జయప్రదం చేయండి
- జిల్లా సహాయ కార్యదర్శి జమ్ములు జితేందర్ రెడ్డి





చర్చ, సత్తుపల్లి:భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలకు త్యాగాలకు చిరునామాని అనేకమంది అమరవీరుల రక్తంతో పార్టీ నిర్మించబడిందని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్మల జితేందర్ రెడ్డి అన్నారు.సిపిఐ ప్రచార జాత సత్తుపల్లిలో ప్రారంభమై వేంసూరులో జిల్లా కౌన్సిల్ సభ్యులు రంజాన్ బి. వినాయకత్వంలో ఘనమైన స్వాగతం పలకడం జరిగింది అనంతరం మర్లపాడులో జరిగిన బహిరంగ సభలో జమ్మల జితేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని 100 సంవత్సరాలు కలిగిన పార్టీ దేశంలో ఏకైక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని తెలంగాణ సాయుధ పోరాటం బెంగాల్ తెపాక పోరాటం కేరళలో పునర్ పాయల్ వరపోరాటం. పోరాటంపోరాటం దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆ త్యాగాల వెలుగులు వందేళ్ల పూర్తి చేసుకోవడం జరిగిందని శతవసంతాల కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు దేశంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఉపాధి హామీ పథకం రద్దు కూడా ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జనవరి 18వ తేదీ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సిహెచ్ సీతామహాలక్ష్మి దండు ఆదినారాయణ ఎస్ కే రంజాన్ బి నిమ్మటూరు రామకృష? తడికమళ్ళ యోగు రామలక్ష్మి ఎస్.కె లాల్ మహమ్మద్ పిల్లి భాస్కర్ అంజమ్మ శ్రీను చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్ఐ పుప్పాల రామారావును కలిసిన జిల్లా నాయకత్వం యువ చైతన్య సైకిల్ యాత్రను అభినందించిన ఎస్ఐ




చర్చ: వైరా :వైరా సబ్ ఇన్స్పెక్టర్ పుప్పాల రామారావు గారిని ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, జిల్లా అధ్యక్షులు నాగుల్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సేవలను ఈ సందర్భంగా ఎస్ఐ పుప్పాల రామారావు గారు మాట్లాడుతూ.. సమాజంలో యువత పెడదోవ పట్టకుండా జిల్లా కమిటీ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర చెడు వ్యసనాల బారి నుండి యువతను రక్షించేందుకు నిర్వహించిన “యువ చైతన్య సైకిల్ యాత్ర” వంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీస్ శాఖకు ఇలాంటి ప్రజా సంఘాల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు యువతలో గొప్ప మార్పును తీసుకువస్తున్నాయని, వాటికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. గంజాయి మహమ్మారిని జిల్లా నుండి పారద్రోలడానికి పోలీస్ యంత్రాంగం తీసుకుంటున్న కఠిన చర్యలను వారు అభినందించారు.

## వాసవి క్లబ్ వైరా నూతన కమిటీ ఎన్నిక






చర్చ : వైరా :ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలోమండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్,వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన హాజరైన సభ్యులు అందరి సమక్షంలో స్థానిక వాసవి కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ వైరాను ఎన్నుకోవడం జరిగింది.
అధ్యక్షులు గానంబూరి శ్రీనివాసరా వుఉపాధ్యక్షులుగా ఖాజా సైదారావుప్రధాన కార్యదర్శి గా వజినేపల్లి రవి కుమార్ కోశాధికారిగా,ఇనగుర్తి వెంకట నాగేశ్వరరావు.సంయుక్త కార్యదర్శిగా గజ్జల భాస్కరరావుఅర్గనైజ్ సెక్రటరీగాగ్రంథి విశ్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారూ
మిగిలిన కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామనీ అన్నారుఈ కార్యక్రమంలో నూకల వాసు,కొణతాలపల్లి వెంకట సుబ్బారావు,మిట్టపల్లి సత్యంబాబు,నూకల ప్రసాద్,కొల్లా రాంబాబు,కొమిరిశెట్టి శ్రీధర్,నాళ్ల గంగాధర్,కొదుమురి రవి,తెల్లాకుల సందీప్,మిట్టపల్లి విజయ్,బండారు భాస్కరరావు,వజినేపల్లిరామ కోటేశ్వరరావు,గజ్జల కృషమూర్తి,
చల్లా వేంకట రమణ గ్రంధి లక్ష్మీ నరసయ్య వనమా వెంకటేష్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థినుల ఎంపిక




చర్చ,పెద్దపల్లి:కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ చింతకుంట గురుకుల పాఠశాల గర్ల్స్ అకాడమీకి చెందిన విద్యార్థినులు ఏం. జాగృతిప్రియ,ఎస్. నిత్యశ్రీ 69వ జాతీయస్థాయి అండర్14 విభాగం ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.గతంలో పెద్దపల్లి జిల్లా నందిమేడారం గ్రామంలో జరిగిన పోటీల్లో అత్యంత కీలక ప్రదర్శన కనబర్చి, జాతీయస్థాయికి అర్హత సాధించారు. ఈ నెల 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు కడప జిల్లాలో నిర్వహించనున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారిణులను జోనల్ ఆఫీసర్ శ్రీమతి కే. ప్రత్యూష మేడమ్, డి.సి.ఓ,ప్రిన్సిపాల్ ఏ. లక్ష్మీ మేడమ్, జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. సుష్మా మేడమ్, వాలీబాల్ అకాడమీ కోచ్ బి. సతీష్, పి. సుజాత , హౌస్ మేడమ్స్, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు.విద్యతో పాటు క్రీడల్లోనూ గురుకుల విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు



చర్చ : వైరా :నేడు సావిత్రిబాయి పూలే జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు, బాలికల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వితంతువివాహాలు, ప్లేగువ్యాధి బాధితుల కోసం వారికి ఆమె అందించిన సేవలు తదితర అంశాల గురించి ఈ సమావేశంలో తెలియజేశారు, ముఖ్యంగా చదువుకునే బాలికలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,ఆమె ఆశయాల సాధన కోసం మహిళల అభ్యున్నతి కోసం మన నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు అనంతరం సావిత్రి బాయిపూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులైనా %చీ%. శైలజ గారిని, సిద్ధిఖ గారిని, నాగమణి గారిని, సరస్వతి గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భద్రత ఎక్కడ..



చర్చ, సత్తుపల్లి : ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో పలు వ్యవసాయ పనులకు, ఫ్యాక్టరీ పనులకు ఒక గ్రామం నుంచి ఇంకో గ్రామానికి పదులు 20 సంఖ్యల్లో ఆటోల మీద ప్రయాణం చేస్తూ సామాన్య జీవితం గడుపుతున్న సామాన్యులు. ప్రమాదపు అంచున కూర్చొని తమ ప్రాణాన్ని ఫలంగా పెట్టి కూలి పనికి వెళుతూ జీవనం గడుపుతున్న కూలీలకు రక్షణ లేకుండా పోయింది. అధికారులు రోడ్డు భద్రత వారోత్సవాల పేరుతో సంవత్సరానికి ఒకసారి తూతూ మంత్రంగా భద్రత వారోత్సవాలు జరుపుతున్నామని చెబుతూ ఒకపక్క ప్రజలు జీవితాలు ప్రమాదం జరిగితే గాలిలో కలిసిపోయే పరిస్థితులు ఉన్నాయని మేధావులు అంటున్నారు. ప్రజలు భద్రతా ద ృష్ట్యా పెట్టుకొని సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించి ప్రాణాలకు ముప్పు లేకుండాచూడాలని ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. సంవత్సరానికి ఒకసారి భద్రత వారోత్సవాలు జరుపుకునే విషయంలో ప్రతిరోజు భద్రత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని అలా కల్పిస్తే అనేక ప్రమాదాలు జరక్కుండా ఉంటాయని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



చర్చ, గోదావరిఖని: రామగుండం నియోజకవర్గం లో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివ ృద్ధి గురించి ప్రస్తావించారు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని... అయితే ప్రతిసారి గోదావరి వచ్చే సమయంలో ఈ నిర్మాణాలు నది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందిస్తామని పేర్కొన్నారు. వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే ఈసారి ఈ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నారని... వారి బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.

## స్పీకర్ వైఖరి బాగాలేదు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




చర్చ, వైరా :తెలంగాణలో అసెంబ్లీ జరిగే పద్ధతి గందరగోళంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వైఖరి బాగాలేదని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శనివారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైకు ఇవ్వనని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ప్రతిపక్షాలు అసెంబ్లీకి వచ్చేది ప్రజల పక్షాన పోరాడటానికి కానీ, ముఖ్యమంత్రిని పొగడటా నికి కాదు అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ప్రధాన ప్రతిపక్షం గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కటమే అని తెలిపారు. మూసీ ప్రక్షాళన కంటే ముందు ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ తో ప్రక్షాళన చేయాలని సూచించారు. స్పీకర్ ఇప్పటికైనా అసెంబ్లీ రూల్స్ చదువుకొని, ప్రతిపక్షాల హక్కులను కాలరాయకుండా మెలగాలని కోరారు. ప్రతిపక్షానికి, అధికారపక్షానికి సమానంగా అవకాశాలు ఇవ్వాలని లకావత్ గిరిబాబు తెలిపారు.

## విద్యార్థి దశ చాలా అందమైన దశ

- నాకు కూడా నిక్కరు వేసుకోవాలనిపిస్తోంది
- మానవజన్మకు సార్ధకత అవసరం
- డాక్టర్ కే నారాయణ



చర్చ, చర్ల : విద్యార్థి దశ ఎంతో అందమైన మిమ్మల్ని అందరిని చూస్తుంటే నాకు కూడా నిక్కరు వేసుకోవాలననే కుతూహలం కలుగుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. శనివారం చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాల యాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులుగా ఉండడం ఎంతో, ఈ విద్యార్థి దశలో నేర్చుకున్న పాఠాలు జీవితాలను మలుపు తిప్పుతాయని చెప్పారు. సమస్త జీవరాశులలో మానవ జన్మ ఎంతో పవిత్రమైనదని. అలాంటి ఈ మానవ జన్మకు సార్ధకత తీసుకురావాలన్నారు. సమ సమాజ స్థాపన కావలసిన జ్ఞానం తరగతి గదుల నుండే మొదలవుతుందని, తోటి వారికి తోడ్పాటు అందిస్తూ సమాజాన్ని తీర్చి దిద్దాలన్నారు. అంతా చక్కగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తేవాలని, జీవితాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మారుమూల ప్రాంతంలో విలువలతో కూడిన విద్యా ప్రమాణాలను నేర్పిస్తున్న డాక్టర్ డి ఎన్ కుమార్ ఆశయం తనను ఆకట్టుకుందని, ఈ ఆశయం రాబోయే రోజుల్లో మరింత గొప్పగా చిగురించాలని చెప్పారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఆడపడుచుల ముగ్గుల పోటీలు



చర్చ:- హుస్నాబాద్ :పందిళ్ళ గ్రామంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు

హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో రాబోయే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా మహిళ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు 120 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి ఆరుగురికి బహుమతులు అందజేశారు.

పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో భాగస్వామ్యపు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్యాల సంపత్ రెడ్డి , గ్రామ శాఖకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల అధ్యక్షులు, సిఏ లు పాల్గొన్నారు.

# నిర్బంధాలకు వెరవని నాయకుడు అమరజీవి మద్దెబోయిన నాగస్వామి

- విగ్రహం ఆవిష్కరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




చర్చ,సుజాత నగర్ :నిర్బంధాలను ధైర్యంగా ఎదురించిన ఆదర్శ నేత మద్దెబోయిన నాగస్వామి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కొనియాడారు, శనివారం నాడు మద్దెబోయిన నాగస్వామి సంస్మరణ సభ, విగ్రహావిష్కరణ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన రాఘవాపురం గ్రామంలో జరిగింది, మద్దెబోయిన నాగస్వామి విగ్రహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు కున్సోత్ ధర్మ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగస్వామి సిపిఎం నిర్వహించిన పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. అమరజీవి సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య నాయకత్వంలో సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారన్నారు. నిర్బంధాలు, పోలీసుల దాడులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డాడన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ భూమిలేని పేదలందరికీ సాగుభూమి, ఇండ్ల స్థలాల సాదన కోసం నిరంతరం క ృషి చేశారన్నారు.

వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, బాలు, శంకర్, కొండె క ృష్ణ బచ్చలికూర శ్రీనివాస్,

గూని నాగచందర్, సోలం నాగరత్నమ్మ, చింతల శ్రీనివాసరావు చల్లా ఏడుకొండలు, మురిపిటి రాములు,

చీపు వెంకన్న, తగరం రమేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనవరి 6న బంజారా సర్పంచులు, ఉపసర్పంచ్ లకు సన్మానం




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బంజారా సర్పంచులు ఉపసర్పంచ్ లకు జనవరి ఆరో తారీకు మంగళవారం నాడు జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. శనివారం లక్ష్మీదేవి పల్లి మండలం లోని జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బంజారా సర్పంచ్లు ఉప సర్పంచ్లు దంపతులుగా హాజరై సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి బంజారా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, స్థానిక వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల సంఘాల నాయకులు, జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల గ్రామ స్థాయి నాయకులు ఈ కార్యక్రమానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, బంజారా సంఘాల జేఏసీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ కేశవ నాయక్, ట్రెజరర్ బానోతు రమేష్ నాయక్, సాదు సంఘాల జిల్లా అధ్యక్షులు జేఏసీ నాయకులు, బానోత్ గణేష్ సాదు, మహిళా కో కన్వీనర్ బట్టు మంజుల తేజావత్ రాములు నాయక్, జేఏసీ కో కన్వీనర్లు గుగులోత్ చందర్, గుగులోతు బద్రు, బానోత్ మోహన్, లావుడియా హనుమంతు, మాలోత్ గాంధీ, సోషల్ మీడియా ఆర్గనైజర్ గుగులోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచలో పడకేసిన పారిశుద్యం బీజేపీ ఆందోళన




చర్చ, పాల్వంచ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని బీజేపీ పార్టీ ఆరోపించింది.పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలపై బీజేపీ పార్టీ తరఫున అనేకసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ, గతంలో ఇచ్చిన ఫిర్యాదు పత్రాల ప్రతులను మున్సిపల్ కార్యాలయం గోడలకు అంటించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూపాల్వంచ పట్టణంలో ప్రధాన రహదారులకే పరిమితమై పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని, కానీ చాలా కాలనీల్లో డ్రైనేజీ శుభ్రం చేయకపోవడం, సీసీ రోడ్ల వెంబడి పెరిగిన మొక్కలు తొలగించకపోవడం, బ్లీచింగ్ చల్లకపోవడం, కుక్కలు కోతుల పట్టివేత జరగకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. అలాగే మిషన్ భగీరథ పనుల వల్ల పాడైన సీసీ రోడ్ల మరమ్మత్తులు చేయకపోవడం, రోజువారీ చెత్త సేకరణ లోపించడం, తాగునీటి సమస్య, వీధి లైట్ల సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని అన్నారు.పాల్వంచ పట్టణం గత కొన్ని సంవత్సరాలలో గణనీయంగా విస్తరించిందని, ఇళ్ల సంఖ్య, కాలనీల సంఖ్య, జనాభా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెరగలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పాల్వంచ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి, అన్ని కాలనీల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ప్రజల సహకారంతో ప్రత్యేక ఉద్య మం చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్య్ర కమం లో కొండపాక శ్రీనివాస రావు, లక్ష్మణ్ , వీరన్న, రమేష్ , జలీల్, రాములు, వినయ్, రామినాయుడు, శేఖర్ లు పాల్గొన్నారు

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు గుర్తిస్తే ఇండ్ల కోసం ఇస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



చర్చ, ఖమ్మం : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత ఇండ్లు మంజూరు చేశామని, మరో మూడు విడతలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వంలాగ ఎన్నికలప్పుడే ఇండ్ల గురించి హామీలు ఇవ్వకుండా తాము చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. పేదవాని ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి సంవత్సరం మార్చి- ఏప్రిల్ నెలల కాలంలో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. శనివారం శాసనసభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లలో సుమారు 3లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, సుమారు 52వేల ఇండ్లు గ ృహప్రవేశానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా తొలివిడత మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌళిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టిగారి సూచనల మేరకు744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు.

కొన్ని 2 బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు.2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర?యం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు

2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చుకాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర?యం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్దప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్‌ఎంసీ పరిధిలో గ ృహనిర్మాణానికి స్థలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిద్దంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 400-600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర?యం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్ధిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

# మహిళా సమానత్వానికి పునాది సావిత్రిబాయి పూలే




చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జీవితం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేటి మహిళా సమానత్వానికి బాటలు వేసిందని అన్నారు. మారుమూల గ్రామంలో పుట్టిన సావిత్రిబాయి పూలే తొమ్మిది సంవత్సరాల వయసులో సామాజిక తత్వవేత్త ప్రజాకవి కుల నిర్మూలన వ్యవస్థకు పాటుపడిన జ్యోతి బాపులే ను వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత ఆమె జీవితంలో తన భర్త సహకారంతో చదువుకొని చదువుకు దూరంగా ఉన్న అణగారిన వర్గాలకు, మహిళలకు విద్య నేర్పించాలని సంకల్పంతో మొట్టమొదటిసారిగా మర్రి చెట్టు కింద పాఠశాలను ప్రారంభించారు. ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా అది వెనుకబడిన వర్గాల నుంచి ఉండడం సహించలేని అగ్రవర? ఆధిపత్య కులాలు ఆమెపై భౌతిక దాడులు చేయడం, దురాషేలాడడం, అవమానించడం ఎన్నో చేసినప్పటికీ తట్టుకొని నిలబడి మహిళ అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని పోరాట స్ఫూర్తిని చాటింది.అలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలలో మహిళ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వారిని సత్కరించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం సంతోషకరమన్నారు. అలాంటి వీరవనిత జీవిత చరిత్రను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం కేడం లింగమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బీసీ జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మార్క అనిల్ గౌడ్, బహుజన నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, పెరమండ్ల నర్సాగౌడ్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, కోడం ప్రభాకర్, గొర్ల ఐలేష్ యాదవ్, మైదం శెట్టి వీరన్న, బత్తుల చంద్రమౌళి, కిషన్ నాయక్, గట్టు రాములు గౌడ్, బత్తుల రవి, ఎనగందుల శంకర్, వేల్పుల రాజు, అనిల్, సుధాకర్, బుర్ర పరశురాం గౌడ్, రవీందర్, సావుల రాజయ్య, దుబాల శీను, సంజీవరెడ్డి, గాజుల చంద్రయ్య, మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, నోముల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 69 వ జాతీయ కబడ్డి పోటీలకు 33 జట్లు రిజిస్ట్రేషన్ పూర్తి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 7వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్17 బాలుర విభాగంలో నిర్వహిం చబడనున్నాయని, మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కరా?టక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బిహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలీ మరియు డామన్ డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ నవోదయ విద్యాలయ సమితి సీబీఎస్ఈ వెలారే స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్సీఈ విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా ఏర్పాట్లు తదితర

అంశాలపై పకడ్బందీ చర్యలు తీసుకు ంటున్నట్లు చెప్పారు. ఈ జాతీయ క్రీడా ఈవెంట్‌ను విజ య వంతంగా నిర్వహించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరి ంత పెంచేలా సంబంధిత శాఖలు, నిర్వాహకులు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు

# కమ్యూనిజం అజరామరం

- పదవులకంటే ప్రజలే ముఖ్యం
- ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏ నాడైనా ప్రజల కోసం పనిచేసాయా
- అసెంబ్లీకి రానివారు రాజీనామా చేయాలి
- ఆ 5 గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపండి
- శతవసంత ముగింపు సభను జయ ప్రదం చేద్దాం
- సిపిఐ నేత నారాయణ





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డా.కే నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు కొమ్ము న ృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్ము వేసిన చందంగానే ఉంటుందని చెప్పారు. గోదావరి జలాలు వ ృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని ఆ సమస్యను ఇరు ముఖ్యమంత్రులు పరిష్కరించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలానికి చెందిన ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని, ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన కారణంగా సరిహద్దులు గజిబిజిగా ఉన్నాయని వాటిపై పాలకులు మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అలిగి అసెంబ్లీకి రావడం లేదని, ప్రజా ధనంతో జీతభత్యాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారు చట్టసభలోకి రాకపోవటం అన్యాయమని, అలాంటివారు వారి పదవులకు రాజీనామా చేయటం మంచిదని చెప్పారు. త్వరలో జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీ కుమారి, వీషంశెట్టి పూర?చంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివా సరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయుమ్, అడ్డగర్ల తా తాజీ, నూప తిరుపతి, పోతయ్య,

పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనా రాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర?, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్క రాజా రావు, సర్పంచ్లు నూపా సు నీత, శ్యా మల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తది తరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

- స్త్రీల విద్యాభివ ృద్ధికోసం క ృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి
- స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి మరియు గొప్ప రచయిత్రి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్
- ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం.




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** శనివారం నాడు స్థానిక కొత్తగూడెం సిధార్థ కళాశాల విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ పాల్గొని మాట్లాడుతూ. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామజిక విప్లవ మాత ృ మూర్తి సావిత్రి భాయి పూలే. నేటి సమాజంలో సావిత్రి భాయి ప్రాముఖ్యత చాల గొప్పది.

■ 1831 జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నంగావ్లో సావిత్రి భాయి జన్మించారు. 1847 నాటికి భర్తతో కలిసి బాలికల కోసం పుణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపడటం కొందరికి నచ్చకపోవడంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పాల్పడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్ళువిసరడం,అసభ్య పదజాలం వాడటం వంటివి చేసారు. అయిన కూడా ఎక్కడ భయపడకుండా తాను అనుకున్న పనిని చేయడానికి ఎంతో సాహసం చేసారు. ఎక్కడ వెనకడుగు వేయకుండా బాలికల చదువు కోసం, విద్యాభివ ృద్ధికోసం పని చేసారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరుతో మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్షత అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ పిల్లలే అని భావించారు. 1874 లో ఒక వితంతువు బిడ్డని పూలే దంపతులు దత్త పుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అని పేరు పెట్టి పెద్దవాడిని చేసి డాక్టరు చేసారు. 1873 లో "సత్య శోధక్ సమాజ్ మహిళా విభాగం" పేరుతో కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. తన భర్తతో పాటు తాను అనేక అవమానాలు , కష్టాలు అవమానాలు ఎదుర్కొన్నారు.తన వ్యక్తిగత జీవితాన్ని బాలికల చదువు కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం త్యాగం చేసారు. అనాథ స్త్రీలకు, పిల్లలకు, శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసారు.1890 లో భర్త జ్యోతి రావు పూలే మరణిస్తే తానే అంత్యక్రియలు చేసారు.1896, 97 సంవత్సరంలో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసేసాయి. ఇటువంటి పరిస్థితుల్లో పేదలకు జోలె పట్టి కరువు ప్రాంతాలకు విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకినటువంటి పేదలకు దగ్గరుండి సేవలు అందించారు. వారి కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు.వేల మందికి భోజనాలు పెట్టారు.1897 మర్చి 10 న ఒక పిల్లవాడికి సేవ చెస్తూ ఉండగా ఆమెకి ఆ వ్యాధి సోకి మరణించడం జరిగింది. సావిత్రి భాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, త్యాగం, సేవ, నిబద్దత, కలిగిన మహిళ ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారల వెలుగొందుతూనే ఉంటారని తెలియజేసారు.

# మేడారం జాతర ముందే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

- 3, 4 నెలల ముందు నుండి పటిష్టంగా అభివృద్ధి పనులు ప్రభుత్వం ఎందుకు చేపట్టకూడదు



**చర్చ, చర్ల :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జనవరి 28 29 30 తేదీలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు రోడ్లు విస్తరణ మరుగుదొడ్లు టాయిలెట్లు మంచినీటి కుళాయిలు ఇలా అనేక అభివృద్ధి పనులకు మేడారం జాతర ముందే హడావుడిగా

ఎందుకు ప్రభుత్వం చేపడుతుందని అలాగే మూడు నాలుగు నెలల ముందు నుండే మేడారంలో జరిగే అభివృద్ధి పనులు చేపడితే కొంత మేరకైనా నాసిరకం లేకుండా నాణ్యతగా పనులు జరిగేవని. ఎందుకంటే రోజురోజుకు మేడారంలో భక్తుల సంఖ్య రద్దీ పెరిగిపోతున్న సందర్భంగా అక్కడ జరిగే కోట్ల రూపాయల అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు జాతర సమయం

దగ్గర పడుతుందని హడావుడిగా త్వరగా పూర్తి చేయాలని దురుద్దేశంతో నాసిరకంగా పనులు

చేపడుతున్నారని శనివారం నాడు ఒక ప్రకటనలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు

పాయం సత్యనారాయణ

ఆరోపించారు..

## నూతన సంవత్సర సందర్భంగా పాత పాల్వంచ షిర్డీ సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో క్రీడా పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు



**చర్చ, పాల్వంచ :** పాత పాల్వంచలోని షిర్డీ సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. గురువారం, శుక్రవారం రెండురోజులు మ్యూజికల్ చైర్, త్రోబాల్, క్యారంబోర్డు, పరుగు పందేల వంటి క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో వృద్దులు సైతం పాల్గొనడం విశేషం. శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో విజేతలకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహకులను, మహిళలను అభినందించారు.

ఈ సందర్భంగా కొత్వాల నూతన సంవత్సర శుభాకాంక్షలు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, క్రీడల నిర్వాహకులు చంద్రలేఖ, భవాని, కృష్ణకుమారి, కల్పన, మన్నీసా, కృష్ణవేణి, రాఘవమ్మ, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, జనార్ధన రెడ్డి, ముదిగొండ శ్రీనివాసరావు, పూజారి సతీష్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీఆధ్వర్యంలో 80 మంది వితంతువులకు చీరలు, దుప్పట్ల పంపిణి




**చర్చ, చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 80 మంది వితంతువులకు ఉచితముగా చీరలు, దుప్పట్లు పంపిణి చేసారు. జిఎస్ఎస్ చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నం సొలొమోను అధ్యక్షతన చర్ల ఏరియా లోని కొత్తూరు సింగసముద్రం, పూజారి గూడెం, లిల్లీ కాలనీ, దేవనగరం, అంబేద్కర్ నగర్, నాయకుల కాలనీ, పెద్ద పెల్లి, గన్నవరం కాలనీ, అంబేద్కర్ నగర్, రైస్ పేట గ్రామములో ఉన్న వితంతువులకు చర్ల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం గారి చేతులమీదుగా చీరలు, దుప్పట్లు ఉచితముగా పంపిణి చేసారు. ఈ యొక్క కార్యక్రములో సీనియర్ దైవజనులు వెలగల పేతురు పూజారి లక్ష్మీనారాయణ ( సొలోమోన్ ) పాస్టర్. ఇరుప ఏసుదాసు గారు కుషినీ ఆనంద్ రాజుగారు ప్రభుదాసు ప్రసాద్ డేవిడ్ మత్రం. రూతు కనితి, రిబుక ఏక పౌల్ దేగల యేసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెవి ఆర్ లో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు






**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం నాడు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి అధ్యక్షత వహించారు.మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే వి ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో స్త్రీ విద్యకువితంతుపునర్వివాహాలకు సావిత్రిబాయి చేసిన కృషినికొని యాడారు.సమాజంలో ఆదర్శవంతమైన మహిళా జీవితాలనుస్ఫూర్తిదాయకంగా తీసుకొని విద్యార్థులు తమ జీవితాలను ఉజ్వలంగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన తల్లి సేవలను గుర్తించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా చరిత్ర విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జీవితానికి సంబంధించి ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పీర్ సాహెబ్ అధ్యాపక అధిపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర్ణమి రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు



**చర్చ:- హుస్నాబాద్:** శనివారం రోజున ఆలయ ముఖ మండపం నందు మహాగణపతి పూజ శ్రీ అమ్మవారికి పంచామృత అభిషేకం ఆరుద్ర నక్ష నక్షత్రం సందర్భంగా శివుడికి అభిషేకం మరియు ప్రతి పౌర్ణమి కి నిర్వహించే చండీ హెూమం మహా నివేదన తీర్థప్రసాద వితరణ ఆశీర్వచనం జరిగింది ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సుమలత దంపతులు మహా అన్నదానం చేయగా చిత్తారి రవీందర్ పద్మ దంపతులు ప్రసాద వినియోగం చేసినారు ఆకుల వెంకన్న రజిత ఆలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ అరుణ గరిగే లక్ష్మీ నరేందర్ కుమార్ నీరజ సుల్తానాబాద్ మరియు కొట్టే సాయి కృష్ణ సాయి దీవన హెూమం నిర్వహించగా బొలిశెట్టి శివయ్య పూదరి చంద్రమౌళి గౌడ్ పూదరి రవీందర్ గౌడ్ పెరుమాండ్ల మల్ల గౌడ్ పెరుమాండ్ల నర్సాగౌడ్ ఆలయ అర్చక సిబ్బంది తాటికొండ పరమేశ్వర్ శర్మ అర్చకులు కొత్తకొండ దేవస్థానం అర్చకులు టివినయ్ శర్మ ఎం శివ కుమార్ కే శశాంక్ భరద్వాజ్ ఎన్ శ్రవణ్ కుమార్ నీల కుమారస్వామిపున్న హనుమంతు గీకురు రమేష్ వీర రాజు మరియు భక్తులు పాల్గొన్నారు అమ్మ వారి సేవాలో పి కిషన్ రావు.

## చర్ల మండల బీఎస్పీ అధ్యక్షునిగా కొండా చరణ్




చర్చ, చర్ల :గౌరవనీయులు బీఎస్పీ స్టేట్ కోఆర్డనేటర్ శ్రీ దాగిల్ల దయానంద రావు మరియు గౌరవనీయులు బీఎస్పీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు శ్రీ కొండా చరణ్ ని బహుజన్ సమాజ్ పార్టీ (బి ఎస్పీ) చర్ల మండల అధ్యక్షులుగా, బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడనైన పడిగల వెంకట్ నియమించడం జరిగింది. ఈ నియామకం శనివారం నుండీ అమలులోకి వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు చర్ల మండల ప్రజలు, అధికారులు, విలేకరి మిత్రులు అందరు గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. బహుజనుల ఐక్యత కొరకు బహుజన ఉద్యమ సమాజంలో నిర్మానానికి సర్వ సమానత్వం కొరకు చర్ల లో బీఎస్పీ పార్టీ ఆదేశాల మేరకు కొండా చరణ్ జరిపే కృషికి పార్టీ శ్రేణులు మరియు సమస్త చర్ల మండల సమాజం సహకరించాలని కోరుతున్నాము.

## ధరణి ఏరోటెక్ వ్యవసాయ డ్రోన్స్ షాప్ ను ప్రారంభించినటిజిఐడిసి చైర్మెన్ మువ్వా





చర్చ, సత్తుపల్లి: వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో శనివారం రవి బాబు ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధరణి ఏరోటెక్ వ్యవసాయ డ్రోన్స్ షాప్ ప్రారంభించి అనంతరం డ్రోన్స్ ను ఆసక్తిగా తిలకించిన టి జి ఐ టి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన వ్యవసాయ పద్ధతులు అందుబాటులోకి తీసుకు వచ్చినందుకు గాను షాపు నిర్వాహకులకు యాజమాన్యానికి కృత్జతలు తెలిపారు. ఈ ప్రాంతంలో రైతు సోదరుల ఆదర అభిమానాలను పొందాలని షాపు యజమానిని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు


- మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ
- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ






చర్చ: వైరా తల్లాడ : ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామం, వెంకట రాముని తండ లో ముందుగా ప్రముఖ సంఘ సేవకురాలు, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ లు శుభాకాంక్షలు తెలియజేసారు. మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా యు పి ఎస్ వెంగన్నపేట పాఠశాల మరియు యు పి స్ వెంకట్రాముని తండా పాఠశాల నందు 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వటం జరిగింది. పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు, ప్రజలు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫొటో సోర్టీ మంచు దుప్పటి





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:గత కొన్ని రోజులుగా కొత్తగూడెం ప్రాంతాన్ని పొగమంచు తీవ్రంగా కమ్మేస్తోంది. ఉదయం 9 10 గంటల వరకు మంచు తెరలు వీడకపోవడంతో జనజీవనం మందగి ంచింది. శనివారం తెల్లవారు జామున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర దాన్ని మంచు దుప్పటి పూర్తిగా కప్పే సింది.ఎదురుగా ఉన్న మనిషి కూడా కనిపించని స్థాయిలో దట్టమైన పొగమంచు ఏర్పడింది. జాతీయ, రాష్ట్ర రహదారులు మంచులో మాయమవడంతో వాహనాల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పొగమంచు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



చర్చ, కొత్తగూడెం :జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఎస్సీ, ఎస్టీ,,బీసీ, మైనార్టీల, జిల్లా నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, అలనాడు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కి చదువు చెప్పి, ధైర్యసహాసాలు నేర్పించి మహిళలలో చైతన్యం నింపిన పూలే ఆదర్శంగా ఈనాడు తాండ్ర వెంకటేశ్వర్లు కూడా మహిళల్లో చైతన్యం రావాలని ధైర్యంగా ముందడుగులో ఉండాలని సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలని మా మహిళలను చైతన్యవంతం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి, పూలే వర్ధంతి జయంతి, సావిత్రిబాయి పూలే వర్ధంతి జయంతి, ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా మహిళా సంఘం నాయకురాల్లను, కాలేజీ స్టూడెంట్స్ ని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నాయకులను, నాయకురాళ్లను ఆహ్వానించి వివిధ సంఘాల నాయకుల సందేశాన్ని వినిపించి మహిళలు మరింత ముందడుగులో ఉండాలని, మన భారత దేశ సంప్రదాయ అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది, ఈ సందర్భంగా ఉపాధ్యా రాళ్లను, మహిళ సంఘ నాయకురాళ్లను, శాలువాలతో సత్కరించడం జరిగినది, ఇంత మంచి కార్యక్రమం జరిపించి మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తున్న తాండ్ర వెంకటేశ్వర్లకు మహిళా సంఘ నాయకుల తరఫునుండి శాలవాతో సత్కరించడం జరిగినది,ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అంకివీడు ప్రసాద్, గౌడ గాని శ్రీనివాస్ యాదవ్, దళిత సంఘాల నాయకులు చదలవాడ సూరి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు కోటా శివశంకర్, జై భీమ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎర్ర కామేష్, జేఏసీ నాయకులు మోదుగు జోగారావు, బీసీ నాయకులు పడాల భవాని, డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిష రత్నకుమారి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షురాలు మేదిని లక్ష్మి, యోగ మాస్టర్ కొచ్చర్ల రాణి, మాల మహానాడు జిల్లా నాయకురాలు బడిగల పుష్పలత, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జిల్లా నాయకులు పరమేష్ బొంకూరి పరమేష్, కుంపటి నాగరాజ్, మహంకాళి బిక్షపతి, యోగ మాస్టర్ గుమలాపురం సత్యనారాయణ, దూడపాగ శివ, మొగలి పాక మురళి, గిరిజన నాయకులు బిక్కులాల్, సిద్దార్థ కాలేజీ ప్రిన్సిపాల్ రవి, ఉపాధ్యాయులు సుమతి, ప్రవల్లిక, సాత్విక, మరియు సిద్ధార్థ కాలేజీ పిల్లలు పాల్గొన్నారు

# నిరుపేదలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

**- మార్పు,ఒక అడుగుతోనే కాకర్ల బాబి**




చర్చ, చర్ల :చర్ల మండలం లోని తేగడ పంచాయతీ పరిధిలోని గల మేడివాయ కాలనీకి చెందిన క్యాన్సర్ పేషెంట్ సూదుల పెద్దలక్ష్మి డయాలసిస్ పేషెంట్ మడకం భద్రమ్మ లు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవడానికి తగినంత ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అట్టి విషయం తెలిసిన కాకర్ల బాబి సహృదయంతో మానవత్వ దృక్పథం తో ఆ నిరుపేద కుటుంబానికి ఇరవై ఐదు కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులను అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిన్న సన్నివేశం నా మనసును మార్చివేసింది. గతంలో ఎందరికో వందలు వేలల్లో దానం చేసిన కానీ కలగని మనస్సు తృప్తి ఈ రోజు ఈ నిరుపేద కుటుంబాలకు చేసిన ఈ చిరు సహాయం నాకు ఎంతో తృప్తిని ఇచ్చిందని ఆయన అన్నారు.ఇక ముందు కూడా తనవంతుగా నిరుపేదలకు సహాయం చేయడంలో ముందుంటానని ఆయన అన్నారు. అనంతరం యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో మార్పు అనేది ఎప్పుడూ ఒకప్పుడు వస్తుంది. మార్పు చెందిన వ్యక్తి ఉజ్వలమైన తేజస్సుతో వెలుగొందుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో తనదైన పాత్రను పోషిస్తూ ప్రజల మన్ననలను పొందుతారు అనడంలో అతిశయోక్తి లేదు. అది నేడు కాకర్ల బాబి అందించిన అతి చిరు సహాయమే అందుకు నిదర్శనం అని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో నిర్వహించాలని మనస్ఫూర్తిగా బాబీ ని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ పంచాయతీ కార్యదర్శి హర్షిని గ్రామ పెద్దలు ఆళ్ల రామారావు ఏడుకొండల మురళి మామిడి రాజు బిఆర్ఎస్ యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు సూదుల వెంకటేశ్వర్లు సూదుల వినయ్ మరియు ఈ కార్యక్రమానికి కర్మ కర్త క్రియ అన్ని తనై నిర ంపేదలకు తన వంతు సహాయాన్ని అందించాలనే నిరంతరం తప ంచే మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి కి మరియు దాత కాకర్ల బాబి కి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.


## కార్మిక వర్గ పరిరక్షణ కోసం వందేళ్లుగా పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ జయప్రదం చేయండి






చర్చ, సత్తుపల్లి: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు..... బ్రిటిష్ కాలం నుండి 1925 డిసెంబర్ 26వ తారీకు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని అందిస్తూ ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గ పరిరక్షణ కోసం అనేక చట్టాలు హక్కులు సాధన కోసం ఎందరో అమరవీరుల త్యాగాలతో అనేక చట్టాలను తీసుకువచ్చిందని అట్ట చట్టాలను కాపాడుకోవాలంటే కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు సిపిఐ ప్రచార జాత కల్లూరు వచ్చిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుంచి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి దేశంలో కార్మిక వర్గం పై కత్తి దూసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశంలో రైతులు కార్మికులు కష్టజీవులు పేదల కంటే కార్పొరేట్ కంపెనీల మీద ఎక్కువ ప్రేమ చూపుతున్నారని అంబానీ ఆదానిలకు ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలు మాఫీలు చేశారని ఆయన విమర్శించారు దేశంలో ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ రక్షణ కోసం ఈ దేశంలో ప్రజా సంక్షేమం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు త్యాగాలు తెలిసిందని అతి పార్టీకి ఈనాడు వంద సంవత్సరాలు పూర్తి అయ్యాయని డిసెంబర్ 18 తారీకు ఖమ్మం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు రానున్న కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేయడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరు తొలగించి ఉపాధి కూలీల పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు ఈ దేశంలో కమ్యూనిస్టులు అవసరం ఏర్పడిందని ఈ దేశం ప్రజాస్వామ్యం రాజ్యాంగం పడడం వెళ్లాలంటే కమ్యూనిస్టులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అలనాటి అమరవీరుల స్ఫూర్తితో భూమి కోసం వృత్తి కోసం పీడిత జన విముక్తి కోసం వేలాదిమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి యొక్క స్ఫూర్తితో వంద సంవత్సరాలు మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ వి సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు ఐటిసి జిల్లా నాయకులు వేం రాంబాబు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



చర్చ, కొత్తగూడెం :స్త్రీ విద్యకు బాటలు వేసి, సమాజంలోని అసమానతలపై పోరాటం చేసిన మహోన్నత సంస్కరణవాది సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు అధ్యక్షతన మరియు ఆధ్వర్యంలో జరిగింది. పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ, స్త్రీలు విద్య ద్వారా మాత్రమే సామాజిక అసమానతలను తొలగించుకొని స్వేచ్ఛగా ఎదగగలుగుతారని సావిత్రిబాయి పూలే నిరూపించారని అన్నారు. మనువాద ఉక్కుపాదాల కింద నలుగుతున్న సమాజానికి అక్షరాల ద్వారా వెలుగు చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళలకు చదువు అనే దీపాన్ని వెలిగించి, అణచివేతలకు ఎదురొడ్డి నిలిచిన చదుల తల్లి ఆమె అని పేర్కొన్నారు .అవమానాలు, అడ్డంకులు, దాడులను ఎదుర్కొంటూ కూడా వెనుకడుగు వేయకుండా విద్యను అందరికీ పంచిన ధైర్యశాలి మహిళ సావిత్రిబాయి పూలే అని, ఆమె వేసిన బాటలోనే నేటి మహిళలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారతకు విద్యే ప్రధాన ఆయుధమని ఆమె జీవితం బోధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావిద్, గౌరవ సలహాదారులు ఉప్పునూరి నాగయ్య, అవుట్ పల్లి రాంబాబు స్వామి, గుమ్మలాపురం సత్యనారాయణ, మన్నె వెంకన్న, కారం సీతారాములు తదితర ప్రముఖులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సావిత్రిబాయి పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ముఖ్యంగా మహిళలు విద్య, స్వావలంబన, సమానత్వం కోసం ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరలో సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సంకల్పం చేశారు.

# ప్రజల ప్రేమానురాగాలను పొందడం మా అదృష్టం

- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
- ఘనంగా డాక్టర్ దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు






చర్చ, సత్తుపల్లి:ఏ జన్మ పుణ్యమో సత్తుపల్లి లో ఇంతమంది ప్రజల ప్రేమానురాగాలను పొందటం మా కుటుంబ అదృష్టమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు, శనివారం ముందు గా సత్తుపల్లి పట్టణంలో వెంగళరావు నగర్ నుంచి రింగ్ సెంటర్ మీదుగా వేంసూర్ రోడ్డు ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి,రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలకు హాజరై 50.కే జీ ల భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆమె మాట్లాడుతూ,మా రాజకీయ జీవిత చరిత్ర లోసత్తుపల్లి యువతను పేకాట, కోడి పందాలు బెట్టింగ్ కు బానిసలు కాకుండా అరికడతామని, సత్తుపల్లిని సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోనివ్వమని, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొందరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని మోసం చేసిన వారిని ఉపేక్షించేది లేదని ప్రజలు త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని సర్పంచ్ ఎన్నికల్లో వెన్నుపోటు దారుల పై రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు ,టిపిసిసి అధ్యక్షులకు నివేదిక అందించామని వారి పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పకుండా తీసుకుంటుందని ఆశాభావం ఆమె వ్యక్తం చేశారు, త్వరలో జరగనున్న మున్సిపల్, జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో సత్తుపల్లి అడ్డా పై కాంగ్రెస్ జెండా ఎగరాలని ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భారీ మెజార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయా లని ఆమె కోరారు, అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్, జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సభను ఉద్దేశించి మాట్లాడారు, ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి, రక్తదాతలను అభినందించారు,

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వేంసూరు పెనుబల్లి కల్లూరు తల్లాడ మండలాలకు చెం దిన సర్పంచులు, వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పేద విద్యార్థులకు దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ పాల్గొన్న వైరా ఎస్సై పుష్పాల రామారావు

- ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానుయేల్



చర్చ:వైరా :మండల పరిధిలోని పాలడుగు,గొల్లెనపాడు గ్రామాల్లో గల గ్రేస్ సర్వీస్ సొసైటీ డే కేర్ సెంటర్ల లో విద్యనభ్యసిస్తున్న 141మంది పేద విద్యార్థిని విద్యార్థులకు వైరా ఎస్సై పుష్పాల రామారావు,స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానుయేల్ గార్ల చేతుల మీదుగా దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్స్,బొమ్మలు, సబ్బులు, పేస్టులు,పౌడర్లు తదితర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్ గారిని ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి.రాము,జి. మురళీకృష్ణారెడ్డి,సెంటర్ల సిబ్బంది మోదుగు వినోద్ కుమార్,గంజి రోజమ్మ,తేల్లూరి రాజేష్, బేబి,సయ్యద్ మహబూబి,మణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ఖమ్మం గడ్డపై సిపిఐ శత జయంతి శతజయంతి ఉత్సవాలు ముగింపు

- భారీగా తరలి రావాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి



చర్చ: వైరా :భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి వంద వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో, శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఈనెల 18న ఖమ్మం లో ఘనంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో శ్రద్ధ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని చేపట్టిన జిబుజాత శనివారం త వైరా వచ్చింది. ఈ జాతకు సిపిఐ వైరా పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి రాఘవరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డిమాట్లాడుతూ వైరా, సత్తుపల్లి నియోజకవర్గంలో సిపిఐ శత జయంతి ఉత్సవాలు పండగల జరిగాయి, పేద ప్రజల సమస్యల పరిష్కరించడంలో సిపిఐ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడిందని దేశవ్యాప్తంగా సిపిఐ సమస్యల పోరాటంలో ఎంతో మందిని నాయకులు ప్రాణాలు అర్పించారని అన్నారు ,ఖమ్మంలో జరిగే ముగింపు కు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు ఖమ్మానికి తరలివస్తున్నారని, నాలుగు రోజులు పాటు ఖమ్మం ఎర్రజెండా మయంగా మారిపోతుందని ఆయన తెలిపారు, ప్రతి ఒక్కరూ తన ఇంటి పండగల భావించి సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు భారీగా తరలిరావాలని జమ్మల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా బాబు, జిల్లా కార్యవర్గా సభ్యులు సింగు నరసింహారావు,సీత మాహ లక్ష్మి,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు.కొండ రామకృష్ణ, బండారు పల్లి ముత్తయ్య,ముట కొండ, గారపాటి అశోక్ ,దొబ్బల క్రిష్ణ,యకుబ్ అలి

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫోటో సిమిలర్ ఎంట్రీ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ భాగంగా ఫోటో సిమిలర్ ఎంట్రీ ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో, ఐడీఓసీ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ, జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత, ఖచ్చితత్వం కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలను సరిచేసి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అన్ని దశలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫోటో సిమిలర్ ఎంట్రీలకు సంబంధించి బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన నిర్వహించి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అర్హులైన ఓటర్ల వివరాలను సరిచేయాలని తెలిపారు. మ్యాపింగ్, ఫీల్డ్ వెరిఫికేషన్, డేటా అప్డేషన్ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, రోజువారీ పురోగతిని సమీక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో సమన్వయంగా పనిచేసి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ నిధులు స్వాహా.. కార్యదర్శి సస్పెండ్

చర్చ, పెద్దపల్లి: గ్రామ పంచాయతీ పన్నులు,నిధులు దుర్వినియోగం చేసిన సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్.టి.ఓ లో జమ చేసారని చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ పై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజులలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అంశంపై సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వసూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించారని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్ని తిరస్కరించి మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వాడుకున్నట్లు తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులు ఖండించండి




చర్చ, సత్తుపల్లి:సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం సత్తుపల్లి పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది, మధిర ,ఖమ్మం నగరాల్లో అర్ధరాత్రి నుండి సిపిఎం జిల్లా నాయకులు డివిజన్ నాయకుల ను అక్రమంగా అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మధిర పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించే సందర్భంగా పోలీస్ శాఖ నుండి అనుమతి తీసుకున్నప్పటికీ అక్కడ ర్యాలీ జరగకుండా రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, మల్లు నందిని, హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారు అని అన్నారు అదేవిధంగా మొన్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన నేపథ్యంలో అనేక గ్రామాల్లో దాడులకు పాల్పడుతూ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టుకున్నారని వాటికి నిరసనగా జరుగుతున్న శాంతిర్యాలీ విచ్ఛిన్నం చేస్తూ, భయానికమైన వాతావరణంలో సృష్టిస్తూ అన్నారు సిపిఎం పార్టీగా అక్రమ అరెస్టులను వివరంగా ఖండిస్తున్న అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, మల్లూరి చంద్రశేఖర్, వలి, అర్జున్, భాస్కర్, మహిళా సంఘం నాయకులు తన్నీరు కృష్ణవేణి, శీలం కరుణ, సత్తుపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పుష్పవల్లి, నాగమణి ,రజిని, లక్ష్మణ్, సనందన్ రావు, తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఆడపడుచుల ముగ్గుల పోటీలు



చర్చ:- హుస్నాబాద్ :పందిళ్ళ గ్రామంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలుహుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో రాబోయే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా మహిళ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు 120 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి ఆరుగురికి బహుమతులు అందజేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో భాగస్వామ్యపు బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్యాల సంపత్ రెడ్డి , గ్రామ శాఖకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల అధ్యక్షులు, సిఏ లు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



**మెదక్ రూరల్, జనవరి 03 :** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా హవేలీ ఘన్ పూర్ ఉన్నంత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొని వారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు రవితేజ, నరేష్, శ్రీలత, ఉపాధ్యాయులు చల్ల రవీందర్, దెవులా రాజేశం, అశోక్, మధురాక్షి, జ్యోతి, రజని, ఎల్లమ్మ, ప్రతిభ, సుజాత, ఫయాజ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా అరెస్ట్



**నల్లగొండ సిటీ, జనవరి 03 :** అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా సభ్యులను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి రూ. 1.5 లక్షల నగదు, 6 సెల్ ఫోన్స్, అర కేజీ నకిలీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి శనివారం వెల్లడించారు. 16 డిసెంబర్, 2025న నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధి నెహ్రూగంజ్ ప్రాంతంలోని వినాయక కిరాణా షాపు వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చి కిరాణా సామను తీసుకున్నారు. ఈ క్రమంలోనే దుకాణ యజమానితో పరిచయం చేసుకుని, మాటలు కలిపి పాత బంగారం తక్కువ ధరకు రూ.15 లక్షల విలువైన బంగారం కేవలం రూ.5 లక్షలకే ఇస్తామని నమ్మించారు.నమ్మిన షాప్ యజమాని బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి రూ.5 లక్షలు డ్రా చేసి వారికి ఇచ్చాడు. కాగా వారు అతడికి నకిలీ బంగారాన్ని అంటగట్టారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం తన (డీఎస్పీ శివరాం రెడ్డి) ఆధ్వర్యంలో వన్ టౌన్, సీసీఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని నిందితులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులు ఏడుగురు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారుగా వెల్లడించారు. ఏ1-రమేశ్ కుమార్ (30), ఏ2-పురన్ కుమార్ (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు), ఏ3-రాజా రామ్ (38), ఏ4-మహేంద్ర కుమార్ (19), ఏ5-మానా రామ్ (38), ఏ6-సురేశ్ కుమార్ (28), ఏ7- దేవా రామ్ (45). వీరు ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం పేరుతో పట్టణ శివారులోని కతాలగూడెం శివారులో గుడిసెలు వేసుకుని కుటుంబ సభ్యులతో జీవిస్తున్నట్లు చెప్పారు. కేసును విజయవంతంగా ఛేధించిన డీఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐలు లచ్చిరెడ్డి, వెంకట నారాయణ, సిబ్బంది విష?, రబ్బానీ, అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వహీద్, దస్తగిరి, మహేశ్, నాగరాణిని ఎస్పీ అభినందించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 3 :** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం సావిత్రిబాయి పూజలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరస్వతి, అలీబీన్ అహ్మద్, సర్పంచ్‌లు పోచయ్య, లక్ష్మి, నిసార్, వెంకన్న, రవి, శ్రీను, నారాయణ, జావేద్, ఇస్లాం, సాజీద్, శంకర్, ఎతె శ్యాం, ఉమ, సుప్రజ, సంగీత తదితరులు పాల్గొన్నారు. అలాగే బాపునగర్‌లో బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు నివాసంలో శనివారం బీజేపీ నాయకులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాజ్, దీపక్‌రావ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లుంబినీ దీక్ష భూమి, బుద్ధవిహార్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాయకులు హెూక్టుజీ, సుధాకర్, తుకరాఅం, వినోద్, పెంటయ్య, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్టీ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జీసీడీఓ శంకుతల పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ శివకృష్ణ, హెచ్‌డబ్ల్యూఓ అలీ, ఏఎన్ఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు



**జైపూర్, జనవరి 3 ():** భక్తుల సౌకర్యార్థం ఆలయ అభి వృద్ధికి చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొ న్నారు. శనివారం మండలంలోని వేలాలలో గల గట్టు మల్లన్న స్వామి ఆల యాన్ని కలెక్టర్ కుమార్ దీపక్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డితో కలిసి సందర్శించారు. మల్లన్న స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఎంపీ మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివద్ధికి అధికారుల స మన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి ఏర్పాటుకు అవసర మైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియను త్వరగా చేపట్టాలని సూచిం చారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఎం పీల్యాడ్స్ కింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాల గ్రామ సర్పం చు దేగ స్వప్ననగేష్, డిప్యూటి తహసీల్దార్ సంతోష్, ఇందారం కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 జయంతి

- సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం పోరాడాలి.
- మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాము
- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకురాలు మచ్చా మణి.





**చర్చ: వైరా :** చదువుల తల్లి సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం పోరాడాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలని అధికారికంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా సీనియర్ నాయకురాలు మచ్చా మణి అన్నారు. శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకురాలు మచ్చా మణి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే సంఘం సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధురాలు అన్నారు. మహిళల విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని బలంగా నమ్మిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి శూద్రుల, అస్పృశ్యతకి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా భావించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకరిణి అన్నారు. స్ఫూర్తితో మను వాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిం చడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ నాయకులు కంసాని మల్లికాంబ, చావా కళావతి, మాదినేని రజిని, భూక్యా విజయ, మాడపాటి సుజాత, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మావోల్లో మిగిలింది 17 మందే: డీజీపీ




**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. శనివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన డీజీపీ.. గెరిల్లా ఆర్మీ ముఖ్య నాయకుడు బద్సే సూక్కా అలియాస్ దేవాతో పాటు 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరితో పాటు.. తెలంగాణకు చెందిన రాజిరెడ్డి, అతని భార్య.. ఇద్దరూ లొంగిపోయారని తెలిపారు. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి దేవా అని.. ఎన్ఐఏ నుంచి దేవా పైన రూ. 75 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్య, మంకు, అండా ఇలా మొత్తం 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.లొంగిపోయిన వారిలో తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ అడ్లూరి ఈశ్వరి ఉన్నారని తెలిపారు. 2ఎల్ఎంజీ, అమెరికన్ మేడ్ కోల్ట్ గన్, ఇజ్రాయెల్ మేడ్ టవర్ వేపన్, 8 ఏకే47 గన్స్, 8 ఎస్ఎల్ఆర్ వెపన్స్, 4 బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ సమర్పించినట్లు డీజీపీ తెలిపారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చివేసే హేమోనిషాన్ 19 సైతం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.ఇక పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవారని.. ఇప్పుడు వారి సంఖ్య 66కు చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్‌జీ పూర్తిగా క్షీణించినట్లు అర్థమవుతోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒక్కరు మాత్రమే తెలంగాణ స్టేట్ కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరి ంచారు. సీఎం పిలుపుతో మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ. 5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ. 4 లక్షలు, మిగతా సభ్యులకు రూ. 1 లక్ష రివార్డు అందజేస్తున్నట్లు తెలిపారాయన. మొత్తంగా లొంగిపోయిన వారికి రూ. 1.80 కోట్లు రివార్డు అందిస్తామన్నా రు. తక్షణ సాయంగా రూ. 1 లక్షల చొప్పున ఇస్తున్నట్లు డీజీపీ తెలిపారు.ఇప్పటి వరకు 576 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. తమకున్న సమాచారం ప్రకారం మావోయిస్టుల్లో తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఐదుగురు సెంట్రల్ కమిటీలో, నలుగురు స్టేట్ కమిటీ వారు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# తెలుగు రాష్ట్రాల్లో సంచలనం డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్




హైదరాబాద్, జనవరి3 :భాగ్యనగరంలోని నార్సింగి ప్రాంతంలో శనివారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదా ల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమా రుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకుని చెక్ చేశారు.ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ ఘటన స్థానికంగా కలకలం స ృష్టించింది. ఈ నేపథ్యంలో రాజకీయ కుటుంబ సభ్యుల డ్రగ్స్ వినియోగంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి ఘటనలు బయటకు రావడంతో యువతపై ప్రభావం చూపించే డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

# ఇదెక్కడి సభ ఇదెక్కడి సంప్రదాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫైర్




**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని దేశమంతా చూసిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాలలో సీఎం గంటన్నర సేపు మాట్లాడటం శాసన సభ చరిత్రలో లేదన్నారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా వాడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్య లపై సమాధానం చెప్పకుండా ముఖ్యమంత్రి ఇష్టా రాజ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ చావు కోరుకోవటం... హరీష్ రావును బాడీ షేమింగ్ చేయటం తప్ప సమాధానం చెప్పలేదన్నారు. ముఖ్యమంత్రి నోట్లో మూసి కంపు పెట్టుకొని హరీష్ రావు మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఫైర్ అయ్యారు.స్పీకర్ కూడా ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని మాట్లాడారని తెలిపారు. ఇదెక్కడి సభ... ఇదెక్కడి సంప్రదాయం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి భజన చేయటానికి తాము అసెంబ్లీకి రావాలా అంటూ నిలదీశారు. అందుకే అసెంబ్లీని బహిష్కరించామని చెప్పుకొచ్చారు. ఇప్పుడైనా కనువిప్పు కలిగి వచ్చే శాసనసభా సమావేశాల్లో అయినా తమకు మైక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2016లో కేసీఆర్ పీపీటీకి కాంగ్రెస్ సభ్యులు హాజరుకాలేదని గుర్తుచేశారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్.. ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆనాడు కాంగ్రెస్ లేఖ రాసిందని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉండి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వటం ద్వంద్వ విధానాలకు నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. అవకాశం ఇస్తే అవమానాలను దిగమింగుకొని ప్రజల కోసం పీపీటీ కోసం అసెంబ్లీకి వెళతామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు

# దావరి పుష్కరాలు వైభవంగా నిర్వహించాలి



**జగిత్యాల, జనవరి3 :** గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వ హించేందుకు ప్రణాళికలు రూపొందిం చాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహిం చేందుకు ముందస్తు ఏర్పా ట్లు చేసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్అండ్‌బీ అధికారులు సమన్వయం చేసుకోవా లన్నారు. పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమ యం ఉన్నందున ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మి క పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధా న్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పిం చేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయా లని సూచించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ఉన్న గ్రామాల్లో పుష్క ర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవ సరం ఉంటుందని అధికారులకు సూచిం చారు. గోదావరి నది వెంట పురాతన ఆలయా లను గుర్తించి కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లత, బి.రాజగౌడ్, ఆర్డీవో మధుసూదన్ పాల్గొన్నారు.

# అమరావతిలో మంత్రులు, జడ్జిల భవనాలపై మంత్రి కీలక ప్రకటన

అమరావతి, జనవరి 3: అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు.ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్



కూడా తుది దశకు చేరాయని చెప్పారు.500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# అంతర్వేది రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా

అమరావతి, జనవరి 3: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి( వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి



నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. ఈ ప్రకారం రేపు(ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది.అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర?యం తీసుకుంది. మరింత విస్త ృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర?యించింది. భక్తుల మనోభావాల నేపథ్యంలో నిమజ్జన ప్రక్రియను మరో ముహూర్తంలో అత్యంత శాస్త్రబద్ధంగా నిర్వహించాలని దేవస్థానం, దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# చంద్రబాబు దార్శనికత, లోకేశ్ నిబద్ధతతో పెట్టుబడుల్లో ఏపీ అగ్రస్థానంలో

అమరావతి, జనవరి3 : పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత.2025 ఏప్రిల్ డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వ ృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివ ృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత.

సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరిం చారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకు వచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# శ్రేయ గ్రూప్ కేసులో దూకుడు పెంచిన ఏపీ సీఐడీ నోటీసులు జారీ




కర్నూల్ జిల్లా: ఆంధ్రప్రదేశ్ లో సంచలనం స ృష్టించిన శ్రేయా గ్రూప్ ఆర్థిక కుంభకోణం )కేసులో ఏపీ సీఐడీ దర్యాప్తు వేగవంతం చేసింది. అధిక వడ్డీ ఆశ చూపించి 8,128 మందికి పైగా ప్రజలను మోసం చేసి సుమారు రూ.206 కోట్లు దండుకున్న శ్రేయా గ్రూప్స్ సంస్థపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. శ్రేయా గ్రూప్ సంస్థతో పాటు ఆ సంస్థ యజమానుల వ్యక్తిగత ఆస్తులను జప్తు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సీఐడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే బాధితుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను జప్తు చేసుకునే ప్రక్రియ ప్రారంభించింది.శ్రేయా గ్రూప్ సంస్థతో పాటు యజమానుల వ్యక్తిగత ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఐడీకి అధికారికంగా అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బాధితుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభమైంది. కర్నూల్ జిల్లాలో జూపాడు బంగ్లా మండలంలోని పాలమూరు గ్రామంలో ఉన్న 51.55 ఎకరాల భూమిని అటాచ్ చేయడానికి సీఐడీ అధికారులు తహసీల్దార్ కార్యాలయానికి నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. సీఐడీ నోటీసులతో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నింధితులు పరారీలో ఉండగా వారి కోసం పక్క రాష్ట్రాల్లో కూడా ముమ్మరంగా గాలిస్తున్నామని అధికారులు తెలిపారు

# ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అదనంగా ప్రోత్సహకాలు ఇవ్వాలి

విజయవాడ, జనవరి3: ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రక ృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రక ృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రక ృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రక ృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రక ృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రక ృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రక ృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రక ృతి వ్యవసాయ విధానమే మార్గమని



చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్.ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరిం చారు. ప్రక ృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేక ంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రక ృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రక ృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# చిన్నారిపై టీచర్ దాడి తల్లిదండ్రుల ఆందోళన

కోనసీమ జిల్లా, జనవరి 3: జిల్లాలోని రామచంద్రపురంలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో చోటు చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఎల్‌కేజీ చదువుతున్న నాలుగేళ్ల చిన్నారిని టీచర్ దారుణంగా కొట్టింది. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్‌ను ముట్టడించి ఆందోళనకు దిగారు. చెల్లూరు గ్రామానికి చెందిన ఓ చిన్నారి రామచంద్రపు రంలోని శ్రీ వివేకానంద స్కూల్‌లో



ఎల్‌కేజీ చదువుతోంది.అయితే.. చిన్నారిని స్కూల్ టీచర్ స్కేల్‌తో పాటు, చేతులతో చితకబాది నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ దాడిలో బాలిక తీవ్రంగా గాయపడటంతో తల్లిదండ్రులు ఆమెకు చికిత్స అందజేశారు. ఆపై పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. స్కూల్ యాజమాన్యం, సంబంధిత టీచర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు స్కూల్‌ను ముట్టడించి ఆందోళన చేపట్టారు.ఈ సమయంలో అటుగా వెళ్తున్న మంత్రి వాసంశెట్టి పరిస్థితిని గమనించి కారులో నుంచి దిగారు. ఆందోళనకారులతో చర్చలు జరిపిన మంత్రి.. స్కూల్ యాజమాన్యం, టీచర్, తల్లిదండ్రులతో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశారు. చిన్నారికి న్యాయం జరిగేలా చర్యలు ఇచ్చినట్లు సమాచారం. ఘటనపై అధికారుల చర్యలు కొనసాగుతున్నాయి.

# విజయవాడలో కొత్తగా రెండు ఎలివేటెడ్ కారిడార్లు

విజయవాడ : విజయవాడలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం తెరపైకి వచ్చింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి మచిలీపట్నంలో జాతీయ రహదారులపై జరిగిన సమీక్షలో చర్చించారు. విజయవాడ బస్టాండ్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు, అలాగే బెంజ్ సర్కిల్ నుంచి గోశాల వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని వారు సూచించారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, ఎన్టీఆర్ సర్కిల్, ఆటోనగర్, కానూరు, తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, గోశాల వరకు వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) నిర్మించాలని కోరారు. ఈ సమీక్షలో జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న భూసేకరణ సమస్యలు, డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) లో ఉన్న అభ్యంతరాలు వంటి పలు అంశాలపై చర్చించారు.జాతీయ రహదారులు 216, 65లతో మచిలీపట్నం పోర్టును అనుసంధానించేందుకు రూ.400 కోట్లు మంజూరు కానున్నాయి. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ రోడ్ల నిర్మాణం వల్ల ట్రాఫిక్ భారం తగ్గి, విమానాశ్రయానికి ప్రయాణం సులభతరం అవుతుంది అంటున్నారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవే 65ను జాతీయ రహదారి 16కి అనుసంధానించడానికి మూడు రూట్లలో కనెక్ట్ చేసే మార్గాలు అవసరం ఉంది. వీటిలో తాడిగడప-ఎనికేపాడు మధ్య 4 కిలోమీటర్లు, పోరంకి-నిడమానూరు మధ్య 6 కిలోమీటర్లు, కంకిపాడు-కేసరపల్లి మధ్య 10 కిలోమీటర్లు ఉన్నాయి. మచిలీపట్నం పోర్టు నుంచి జాతీయ రహదారి 65, నేషనల్ హైవే 216 వరకు నిర్మించే రోడ్డులో పోర్టు నుంచి



మాచవరం రైస్‌మిల్ సెంటర్ వరకు 3.7 కిలోమీటర్ల దూరం నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును నిర్మిస్తారు. మాచవరం రైస్‌మిల్ నుంచి నేషనల్ హైవే-65 దగ్గర అండర్‌పాస్ వరకు రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మంగినపూడి తీరం నుంచి మచిలీపట్నం వరకు ఉన్న 8 కిలోమీటర్ల రోడ్డును నాలుగు వరుసల రహదారిగా అభివ ృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు. అవసరమైన చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్వోబీలు) నిర్మాణానికి నిధుల కోసం డీపీఆర్‌లపై ఫోస్ పెట్టారు. గుడివాడలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ప్రస్తుత ఆర్వోబీ నుంచి 3.2 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని ఎన్‌హెచ్-216తో అనుసంధానం చేయాలని ప్లాన్ చేశారు. ఈ రహదారిలో డివైడర్లు, విద్యుదీకరణ, డ్రెయినేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పనులకు అవసరమైన నిధుల కోసం కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

# రికార్డు స్థాయిలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భక్తులు



తిరుమల : ఇటీవల కాలంలో మున్నెన్నడూ లేని విధంగా శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులు రికార్డుస్థాయిలో స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనంలో భాగంగా శుక్రవారం నుంచి సాధారణ భక్తులకు దర్శన అవకాశం కల్పించడంతో నిన్న 83,032 మంది భక్తులు దర్శించుకోగా 27,372 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్‌లో నిలబడి దర్శనం చేసుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 4.10 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. టోకెన్లు లేని భక్తులకు20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని తెలిపారు.


# బీజేపీని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థం చేసుకోలేరు

భోపాల్: యూనిఫాం, శారీరక వ్యాయామాలు ఉన్నప్పటికీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పారామిలటరీ సంస్థ కాదని, బీజేపీని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థం చేసుకోవాలనుకుంటే అది పెద్ద పొరపాటని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సమాజాన్ని ఏకం చేయడం, భారతదేశం మరోసారి విదేశీ శక్తుల గుప్పిట్లోకి వెళ్లకుండా అవసరమైన లక్షణాలు, సద్గుణాలను నింపడానికి ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తుందని భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన తెలిపారు.'మేము యూనిఫాం ధరిస్తాం. కవాతులు, కర్రలతో ఎక్సర్‌సైజ్‌లు చేస్తాం. ఇది చూసి మమ్మల్ని ఎవరైనా పారామిలటరీ సంస్థ అనుకుంటే పొరపడినట్టే. సంఘ్ ఒక విలక్షణ సంస్థ. సంఘ్‌ను అర్థం చేసుకోవడం కష్టం' అని భగవత్ అన్నారు. జన్‌సంఘ్, దాని నుంచి వచ్చిన బీజేపీకి



ఆర్‌ఎస్‌ఎస్ మాత ృసంస్థనే విస్త ృతాభిప్రాయం ఉందని, అయితే అవి సంఘ్?కు వ్యతిరేకంగా అల్లుకున్న కథనాలేనని అన్నారు. ఇవాళ ప్రజలు సరైన సమాచారం కోసం లోతుగా వెళ్లడం లేదని, మూలాలకు వెళ్లరని, వికీపీడియాకు వెళ్తుంటారని, అయితే అక్కడి సమచారం అంతా నిజం కాదని పేర్కొన్నారు. ఎవరైతే సంఘ్ గురించి విశ్వసనీయ వనరుల నుంచి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారో వారికే సంఘ్ గురించి తెలుస్తుందని అన్నారు. ఇలాంటి అపోహల రీత్యా ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర, మిషన్ గురించి వివరించాల్సిన అవసరం ఏర్పడిందని సంఘ్ శాతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న భగవత్ తెలిపారు.

## గూండాగిరితో బెదిరించాలని చూస్తున్నారు



**బెంగళూరు:** బళ్లారి కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి గూండాగిరి చేసి బీజేపీ ఎమ్మెల్యేలను భయపెట్టాలని చూస్తున్నారని, దీన్ని బీజేపీ సహించేది లేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీఎస్ విజయేంద్ర అన్నారు. బళ్లారిలో గురువారం రాత్రి జరిగిన సంఘటనపై విజయేంద్ర బళ్లారికి వచ్చి జనార్ధన్‌రెడ్డిని పలకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి తండ్రి నారా సూర్యనారాయణరెడ్డి ఇంతక ముందు శ్రీరాములను హత్య చేయించేందుకు కుట్రపన్నాడని ఆరోపించారువాల్మీకి మహర్షి సముదాయం, అలాగే వాల్మికి విగ్రహం ఏర్పాటుకు గతంలో యడియూరప్పగా సీఎంగా ఉన్న కాలంలోనే అభివ ృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులు లైనా జనార్ధన్‌రెడ్డి, శ్రీరాములు, అనంద్‌సింగ్ లాంటి వారిని బయపెట్టి ఇబ్బంది గురి చేయాలని చూస్తున్నారని ఇందుకు బీజేపీ పార్టీ తిప్పకొడుతుందన్నారు. భరత్‌రెడ్డి ఆప్తుడు సతీష్‌రెడ్డి మనుషులు గాలి జనార్ధన్‌రెడ్డిని హత్య చేయాలని చూశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో శాంతి భద్రతలు లోపించాయన్నారు.

## కాలు దువ్వి.. కాంగ్రెస్ వారితో రగడకు




**బళ్లారి(బెంగళూరు):** బీజేపీ నాయకుడు గాలి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కాలు దువ్వి రగడకు దిగారని, మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష‘కు ప్లెక్సీలు వేస్తుంటే బీజేపీ నాయకులు జీరి?ంచుకోలేక ఇలాంటి దుశ్చర్యకు పాల్పడారని మాజీ మంత్రి బి. నాగేంద్రఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బళ్లారిలో నాగేంద్ర, కంప్లి ఎమ్మెల్యే గనేష్, బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ం పై బురద చల్లాలనే బీజేపీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, నారా భరత్‌రెడ్డి వాల్మీకి విగ్రహ ప్రతిష‘ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి వాల్మీకులకు గౌరవం తెచ్చేలా చేస్తుంటే బీజేపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. నారా భరత్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డిపై జనార్ధన్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.కేవలం ఫ్లెక్సీల ఘటనను కావాలనే కాల్పుల దాకా తెచ్చారన్నారు. ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మరణం బా?ధాకరమన్నారు. బళ్లారిలో ఇంతక మందు బీజేపీ నాయకులు బాంబులు వేసి బీహర్ తరహాలో చేశారన్నారు. ఇంటెలిజెంట్ విచారణలో వాస్తవాలు బయటపడుతాయన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు.

## పోలింగ్‌కు ముందే 68 సీట్లలో మహాయుతి గెలుపు



**ముంబై:** బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగాల్సి ఉండగా బీజేపీ నేత ృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో ఏకగ్రీవంగా గెలుపొందింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. నామినేషన్ల ఉపసంహారణకు చివరిరోజైన శుక్రవారం పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మహాయుతి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాయుతి భాగస్వాములైన బీజేపీ 44 సీట్లు గెలుచుకోగా, ఏకనాథ్ షిండే సారథ్యంలోని శివసేన 22 సీట్లు గెలుచుకుంది. 2 స్థానాలను అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ దక్కించుకుంది.కల్యాణ్–డోంబివ్లిలో 15 మంది బీజేపీ అభ్యర్థులు పోటీ లేకుండా గెలుపొందారు. బివాండి, పాన్వెల్, జలగావ్‌లో తలో 6 సీట్లలో బీజేపీ అభ్యర్థులు గెలిచారు. ధులేలో నలుగురు, అహిల్యానగర్‌లో ముగ్గురు అభ్యర్థులు గెలిచారు. పుణె, పింప్రి–చించ్వాడ్‌లలో రెండేసి స్థానాలను ఆ పార్టీ పోటీ లేకుండా దక్కించుకుంది. థానేలో 7, కల్యాణ్–డోంబివ్లిలో చెరో ఆరు స్థానాలను శివసేన గెలుచుకుంది. అహిల్యానగర్‌లో ఎన్‌సీపీ 2 సీట్లను సొంతం చేసుకుంది. మాలేగావ్‌లో స్థానిక ఇస్లామిక్ పార్టీ అభ్యర్థి కూడా పోటీలేకుండా గెలిచాడు.కాగా, పలుచోట్ల ఏకగ్రీవ విజయాలపై అధికార మహాయుతి ప్రభుత్వం ఆనందం వ్యక్తం చేసింది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర్ పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కూటమి విజయభేరి మోగించింది.

## బాలికపై అత్యాచారం, టెర్రస్ పైనుంచి తోసివేత



**లక్నో:** అద్దె ఇంట్లో నివసిస్తున్న ఇద్దరు వ్యక్తులు బాలికపై సాముహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆమెను టెర్రస్ పైనుంచి కిందకు తోసేశారు. ఆ బాలిక ప్రమాదవశాత్తు కిందపడి మరణించినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అద్దె ఇంట్లో రాజు, వీరు కశ్యప్ అనే ఇద్దరు వ్యక్తులు నివసిస్తున్నారు.జనవరి 2న అదే బిల్డింగ్‌లోని వేరే పోర్షన్‌లో నివసించే ఆరేళ్ల బాలిక టెర్రస్‌పై ఆడుకుంటున్నది. ఇది గమనించిన ఆ వ్యక్తులు ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత టెర్రస్ పైనుంచి ఆమెను కిందకు తోసేశారు. తీవ్రంగా గాయపడిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను ఆమె తల్లిండ్రులు గుర్తించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ చిన్నారి మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.ఐతే.. ఇద్దరు వ్యక్తులపై పై బాలిక తండ్రి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారిద్దరూ తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసినట్లు పోలీసులకు తెలిపాడు. దీంతో బాలిక మ ృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు పోలీస్ బ ృందాలను ఏర్పాటు చేశారు.కాగా, నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగ్‌లో రాజు, వీరు ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఆ ప్రాంతానికి పోలీసుల బ ృందం వెళ్లగా నిందితులు కాల్పులు జరిపారు. ఈ నేపథ్యంలో నిందితుల కాళ్లపై పోలీసులు ఎదురు కాల్పులు జరిపి అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన తర్వాత అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అనంతరం వారిని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## చరిత్ర సృష్టించిన సిద్దరామయ్య- ‘సుదీరికాల సీఎం’గా రికార్డ్



**కరాటక :** కరాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. సుదీరకాలం పాటు రాష్ట్ర సీఎంగా సేవలు అందించిన నేతగా చరిత్ర స ృష్టించారు. అది కూడా ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల రోజున (జనవరి 1న) ఈ రికార్డ్‌ను క్రియేట్ చేశారు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ పేరిట ఉండేది. 2026 జనవరి 2 నాటికి సీఎం హెూదాలో 2,791 రోజుల పదవీ కాలాన్ని సిద్ధరామయ్య పూర్తి చేసుకున్నారని పేర్కొంటూ కరా?టక ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మాజీ సీఎం దేవరాజ్ ఉర్స్ 2,789 రోజులు అంటే ఏడు సంవత్సరాల 6 నెలల పాటు సీఎంగా సేవలు అందించారు. అప్పట్లో సామాజిక న్యాయ పోరాటానికి మరో బంపర్ రికార్డ్‌సిద్ధం ామయ్య తొలిసారిగా 2013 మే 13న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ లెక్కన సుదీరి కాలం రాష్ట్ర సీఎంగా వ్యవహరించిన రికార్డు 2026 జనవరి 4న ఆయన సొంతం అవుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రమాణ స్వీకారం తేదీకి బదులు, నియామకం తేదీనే ప్రభుత్వ పదవీ కాలం కోసం లెక్కిస్తారని, ఈ లెక్కన 2026 జనవరి 1నే రికార్డు సిద్ధరామయ్య సొంతమైందని కరాటక అసెంబ్లీ సెక్రెటేరియట్ వర్గాలు తెలిపాయి. కానీ 1972 మార్చి 23 నుంచి 1980 జనవరి 7 వరకు నిరాటంకంగా సీఎంగా వ్యవహరించిన రికార్డు మాత్రం ఇంకా దేవరాజ్ ఉర్స్ పేరిటే ఉండటం విశేషం. సిద్దరామయ్య 2013 నుంచి 2018 వరకు సీఎంగా కొనసాగారు.

## అవినీతి ఆరోపణలు గుజరాత్ ఐఏఎస్ అధికారి అరెస్ట్



**అహ్మదాబాద్ :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుజరాత్ ఐఏఎస్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ పటేల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయనకు అహ్మదాబాద్ లోని పీఎమ్ఎల్‌ఏ కోర్టు జనవరి 7 వరకూ ఈడీ రిమాండ్‌ను విధించింది.భూఅనుమతుల జారీకి లంచాలు తీసుకోవడం, నగదు అక్రమ రవాణా ఆరోపణలతో రాజేంద్రకుమార్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే అనుమతులు ఇచ్చేందుకు రాజేంద్రకుమార్ లంచాలు తీసుకున్నారని ఆరోపించింది. లంచాల్లో 50 శాతం ఐఏఎస్ అధికారికి, మిగతా 50 శాతం ఇతర అధికారులకు వెళ్లేదని పేర్కొంది. రాజేంద్రకుమార్ తరఫున ఆయన పీఏ స్వయంగా లంచాలను తీసుకునే వారని నిందితుల్లో ఒకరు చెప్పారని కూడా ఈడీ కోర్టు ద ృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 10 రోజుల పాటు రాజేంద్రకుమార్ కస్టడీని తమకు అప్పగించాలని కోరింది. భూఅనుమతులకు సంబంధించి ఇప్పటివరకూ సుమారు 800 అప్లికేషన్లను గుర్తించామని, వీటి కోసం ఐఏఎస్ అధికారి సుమారు రూ.10 కోట్ల మేర లంచం తీసుకున్నట్టు ఆరోపించింది. అయితే, కోర్టు జనవరి 7 వరకూ మాత్రమే ఈడీ రిమాండ్‌కు అనుమతించింది.2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ రాజేంద్రకుమార్.. సురేంద్రనగర్ కలెక్టర్‌గా పనిచేశారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఇటీవలే బదిలీ వేటు పడింది. ఇక ఈ కేసుకు సంబంధించి ఈడీ గతేడాది డిసెంబర్ 23న డిప్యూటీ కలెక్టర్ చంద్రసిన్హ్ భూపత్‌సింగ్ మోరీని కూడా అరెస్టు చేసింది. ఆయన ఇంటి నుంచి రూ.67.5 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. అది లంచంగా తీసుకున్న డబ్బేనని నిందితుడు అంగీకరించాడని తెలిపింది. కొంత మొత్తాన్ని తాను స్వయంగా, మరికొంత మొత్తాన్ని ఇతరుల ద్వారా సేకరించినట్టు మోరీ అంగీకరించాడని తెలిపింది. ఈ క్రమంలో ఈడీ ఫిర్యాదు మేరకు గుజరాత్ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ క్రమంలోనే రాజేంద్రకుమార్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది.

## మహా పురఎన్నికల్లో ‘మహాయుతి’కి అప్పుడే 68 సీట్లు- పోలింగ్‌కు ఇంకా 12 రోజుల టైమ్



**మహారాష్ట్ర :** మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో పలు స్థానాల్లో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వం విజయం సాధించింది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అభ్యర్థులు 68 స్థానాల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే నామినేషన్ల ఉపసంహరణలో ప్రత్యర్థి పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు పార్టీ నుంచి వైదొలిగారు. ఈ క్రమంలో పోటీ లేకుండానే అధికార ప్రభుత్వానికి అనేక చోట్ల విజయం వరించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి 44, ఏక్‌నాథ్ శిందే నేత ృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేత ృత్వంలోని ఎన్?సీపీ కేవలం రెండు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ విజయం పట్ల అధికార ప్రభుత్వ కూటమి ఆనందం వ్యక్తం చేసింది.అభ్యర్థులను అధికార పార్టీ బెదిరిస్తోంది: విపక్షాల ఆరోపణలుఇదిలా ఉండగా అధికార పార్టీ డబ్బు ఆశ చూపి, ప్రత్యర్థులను బెదిరించి పోటీ నుంచి వైదొలిగేలా చేసిందని విపక్ష పార్టీలు ఆరోపించాయి. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ఎక్స్?లో స్పందించారు. అభ్యర్థులు అర్ధరాత్రి ఆలస్యంగా వచ్చినా నామినేషన్ల ఉపసంహరణను అంగీకరించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ నామినేషన్ల ఉపసంహరణలు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల గడువులోగా అందినట్లుగా పరిగణించాలని ఆదేశించారని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్, నేపాల్ లాగా ఏదో ఒకరోజు ప్రజా తిరుగుబాటు జరుగుతుందని పేర్కొన్నారు. శివసేన పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా స్పందించారు. ఈడీ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరిస్తున్నా రని, డబ్బు ఆశ చూపి ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది!మరోవైపు ఎంఎన్ఎస్ నాయకుడు అవినాష్ జాదవ్ స్పందించారు. “ఓటింగ్ జరగకముందే గెలవాలనుకుంటే ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారు? అధికార పార్టీలు రెండూ వాటిని తమలో తాము పంచుకోవాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతమైంది. వారు ప్రతిపక్షాల బలహీన అభ్యర్థులను ఎంచుకుని తమ పనిని పూర్తి చేసుకున్నారు” అని విమర్శించారు. ఇలాంటి ఏకగ్రీవ విజయాలను నిర్ధరించుకోవడానికి అధికార పార్టీలు ప్రతిపక్ష అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నాయని శివసేన (యూబీటీ) నాయకుడు అరవింద్ సావంత్ ఆరోపించారు.ఇదిలా ఉండగా, 131 మంది సభ్యులున్న ఠాణె మున్సిపల్ కార్పొరేషన్‌కు తమ ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శివసేన శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలో భివండి–నిజాంపుర్ మున్సిపల్ కార్పొరేషన్ (బీఎన్ఎంసీ) ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ఆరుగురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ పార్టీ శుక్రవారం పేర్కొంది. ఠాణె జిల్లాలోని కళ్యాణ్ డోంబివలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం నామినేషన్ పత్రాల పరిశీలన తర్వాత ముగ్గురు శివసేన అభ్యర్థులు, ఒక బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఓ అధికారి గురువారం తెలిపారు. పుణెలోని 35వ వార్డుకు చెందిన బీజేపీ అభ్యర్థులు మంజుషా నాగ్‌పురే, శ్రీకాంత్ జగ్‌తాప్ ప్రత్యర్థులు నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరూ 2017, 2022 మధ్య కూడా ఆ వార్డు నుంచే ఎన్నికయ్యారు.

## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేరళ అభివృద్ధి సాధ్యం



**కేరళ :** కేరళ అభివృద్ధి చెందాలంటే, బీజేపీ సారథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడాల్సి ఉంటుందని కేంద్రమంత్రి, త్రిసూర్ ఎంపీ సురేశ్ గోపి అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలతో బీజేపీ పాలిత రాష్ట్రాలు పొందుతున్న ప్రయోజనాల గురించి ఒకసారి తెలుసుకోవాలని కేరళ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. కేరళలోని కొల్లాంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. అయితే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేకపోయినా తమిళనాడు రాష్ట్రం అభివ ృద్ధిలో దూసుకుపోతోందని సురేశ్ గోపి కొనియాడారు. కేంద్రంలో ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్నా, రాష్ట్ర ప్రజలకు అవసరమైనవన్నీ తమిళనాడు సర్కారు సాధించుకుంటోందని ఆయన వ్యాఖ్యానించారు. కొల్లాం లోక్‌సభ ఎంపీ, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ నేత ఎన్‌కే ప్రేమ చంద్రన్‌తో కలిసి కొల్లాం రైల్వే జంక్షన్‌ను కేంద్రమంత్రి సందర్శించారు. రైల్వే జంక్షన్‌లోని ప్రాచీన భవనాలను వారసత్వ కట్టడాలుగా పరిరక్షించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాల గురించి అధికారులను అడిగి సురేశ్ గోపి తెలుసుకున్నారు.ఫోరెన్సిక్ లేబొరేటరీకి కేరళ సర్కారు స్థలమివ్వ లేదు“కేరళ అభివ ృద్ధి కోసం బీజేపీ తప్పకుండా బలోపేతం కావాలి. అది సొంతంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి లేదా రాష్ట్రంలో ప్రభావశీల రాజకీయ శక్తిగా ఎదగాలి. అలా జరిగితేనే రాష్ట్ర వికాసం సాధ్యమవుతుంది. మచ్చుకు చూస్తే, కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరీని తొలుత నేను ప్రాతినిధ్యం వహిస్తున్న త్రిసూర్‌కు కేటాయించాలని ప్రతిపాదించారు. త్రిసూర్‌లో ఈ లేబొరేటరీ ఏర్పాటుకు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించమని రాష్ట్ర సర్కారును కేంద్ర ప్రభుత్వం కోరింది. కానీ రాష్ట్ర సర్కారు త్రిసూర్‌లో సరిపడా స్థలం లేదని కేంద్రానికి చెప్పింది. ఎందుకంటే త్రిసూర్‌లో నేను బీజేపీ ఎంపీగా ఉన్నాను. అందుకే ప్రతిపాదిత ఫోరెన్సిక్ లేబొరేటరీ త్రిసూర్ నుంచి తిరువనంతపురానికి తరలిపోయింది. రాష్ట్ర సర్కారు ఇలా వ్యవహరిస్తే, కేరళకు మరిన్ని అభివ ృద్ధి ప్రాజెక్టులు ఎలా వస్తాయి రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, అభివ ృద్ధి కోసం కలిసి పనిచేయాలి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలూ అభివృద్ధి చెందాలి. ఏ ఒక్క నగరానికో అభివ ృద్ధి పరిమితం కాకూడదు. ఇప్పటికే త్రిసూర్ జిల్లా చాలా అభివృద్ధి ప్రాజెక్టులను కోల్పోయింది. ఈవిషయాలన్నీ మా జిల్లా ప్రజలకు తెలియాలి” అని కేంద్రమంత్రి సురే శ్ గోపి వ్యాఖ్యానించారు.అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజ యాలు పునరావ ృతం కావాలి“ తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాలు 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావ ృతం కావాలి. జనవరి 5న దిల్లీకి వెళ్తున్నాను. త్వరలోనే నేను రైల్వే మంత్రి అశ్విని వైష?వ్‌ను కలుస్తా. కొల్లాం రైల్వే స్టేషన్‌లోని ప్రాచీన భవనాలను వారసత్వ కట్టడాలుగా పరిగణించాలని కోరుతాను. వాటిని పర్యాటక ప్రదేశాలుగా అభివ ృద్ధి చేయొచ్చు. ఈ రైల్వే స్టేషన్‌లో బ్రిటీష్ కాలంలో నిర్మించిన కొన్ని కట్టడాలను ఇప్పటికే కూల్చేశారు. వాటిని కూడా పరిరక్షించి ఉండాల్సింది” అని కేంద్రమంత్రి సురేశ్ గోపి పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్‌లు- 14మంది మావోయిస్టులు హతం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ లో శనివారం భద్రతా బలగాలు జరిపిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది నక్సలైట్లు మరణించారు. సుక్మా జిల్లాలో 12 మందికి పైగా మావోయిస్టులు హతమవగా, బీజాపుర్ జిల్లాలో ఇద్దరిని పోలీసులు మట్టుబెట్టారు. ఈ ఎదురు కాల్పుల్లో కుంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు మ ృతి చెందినట్లు తెలుస్తోంది.సుక్మా జిల్లాలో ఎన్‌కౌంటర్‌సుక్మా జిల్లాలో మావోయిస్టు కేడర్ల ఉనికి గురించి అందిన సమాచారం ఆధారంగా ఛత్తీస్‌గఢ్?లోని డీఆర్?జీ బ ృందం ఆపరేషన్ నిర్వహించాయి. జిల్లా దక్షిణ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన జరిగిందని ఓ సీనియర్ పోలీసు అధికారి పేర్కొన్నారు. ఘటనా స్థలి నుంచి పలువురి నక్సలైట్ల మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు.బీజాపుర్‌లో ఎన్‌కౌంటర్‌మరోవైపు, బస్తర్ డివిజన్‌లోని నక్సల్ ప్రభావిత బీజాపుర్ జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టుల ఏరివేత ఇంకా? కొనసాగుతోంది. ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టులు మ ృతి చెందారని, వారి మ ృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బస్తర్? ఐజీ సుందర్?రాజ్ ఎన్?కౌంటర్?కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఆపరేషన్ పూర్తైన తర్వాత ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్?కౌంటర్లలో దాదాపు 256 మంది మావోలు మ ృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎల్ఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్‌లతో స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరా వాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.అంతకుముందు, బస్తర్ ప్రాంతంలో మావోయిజం చివరి దశలో ఉందని సుక్మా జిల్లా ఐజీ అన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిరీ?త సమయంలోపు బస్తర్?లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఇట్స్ అఫీషియల్ ఆ ప్లేయర్‌ను వదిలేయండి




బీసీసీఐ ఓ కీలక నిర?యం తీసుకుంది. ఐపీఎల్ 2026 నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించాలని కేకేఆర్‌కు ఆదేశాలు ఇచ్చింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ నిర?యం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 కోసం ఇటీవల జరిగిన వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్(కేకేఆర్) ముస్తాఫిజుర్‌ను రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, బీసీసీఐ కేకేఆర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ, ముస్తాఫిజుర్‌ను టీమ్ నుంచి విడుదల చేయాలని, కావాలంటే అతని స్థానంలో మరొక ఆటగాడిని జట్టులోకి తీసుకోవచ్చునని తెలిపింది.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న వరుస దాడులు, ముఖ్యంగా రెండు నుంచి మూడు వారాల వ్యవధిలో నలుగురు హిందువులను కిరాతకంగా, బహిరంగంగా హత్య చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ఘటనలపై యూనిస్ సర్కార్ బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, బంగ్లాదేశ్ క్రికెటర్‌ను ఐపీఎల్‌లో ఆడించడంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రధానంగా, హిందూ సంఘాలు కేకేఆర్ యజమాని షారుక్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని, బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతుంటే, ఆ దేశ క్రికెటర్‌ను ఐపీఎల్‌లో ఽబీసీసీఐపైనా విమర్శలు వచ్చాయి. పాకిస్తాన్‌తో దౌత్యపరమైన సమస్యల కారణంగా ఆ దేశ క్రికెటర్లను ఐపీఎల్‌లో ఆడించడం లేదు. అలాంటప్పుడు బంగ్లాదేశ్ ప్లేయర్‌లను ఎలా అనుమతిస్తారనే ప్రశ్నలు తలెత్తాయి. ముస్తాఫిజుర్‌ను టీమ్ నుంచి తొలగించాలనే డిమాండ్ తీవ్రతరం కావడంతో, బీసీసీఐ అలెర్ట్ అయింది. విమర్శలను పరిగణనలోకి తీసుకుని, ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని కేకేఆర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని కేకేఆర్ కూడా కన్ఫార్మ్ చేసింది. దీంతో ముస్తాఫిజుర్ ఐపీఎల్ 2026లో ఆడడం లేదు. అతని స్థానంలో మరొక ఆటగాడిని రీప్లేస్ చేసుకునే అవకాశం కేకేఆర్‌కు ఇచ్చింది. ఈ నిర?యం బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల ప్రభావం క్రికెట్ రంగంపై ఎలా పడుతుందో స్పష్టం చేస్తుంది.

# 2026లో కోహ్లీ ముందు మూడు రికార్డులు





2025వ సంవత్సరం విరాట్ కోహ్లీకి అదుతేమైన సీజన్ అని చెప్పొచ్చు. 17 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీ, ఏడాది చివర్లో దక్షిణాఫ్రికాపై రెండు సెంచరీలు, ఆస్ట్రేలియాతో చివరి వన్డేతో కంబ్యాక్.. ఇలా కోహ్లీ ప్రతీ దానిలోనూ అదుతేంగా రాణించాడు. ఇక 2026లో కూడా విరాట్ కోహ్లీ మూడు కీలక మైలురాళ్లు చేధించే అవకాశం ఉంది. మొదటిది.. ఐపీఎల్ చరిత్రలో 9 వేల పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ రికార్డుల్లోకి ఎక్కనున్నాడు. అందుకే కేవలం 339 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. ప్రస్తుతం కోహ్లీ 259 ఇన్నింగ్స్‌లలో 8661 పరుగులు చేశాడు. అలాగే గత మూడు ఐపీఎల్ సీజన్లలోనూ 600 పరుగుల కంటే ఎక్కువే చేశాడు కోహ్లీ.రెండోది.. వన్డే క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించవచ్చు. సచిన్ 452 ఇన్నింగ్స్‌లలో 18426 పరుగులు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 296 ఇన్నింగ్స్‌లలో 14557 పరుగులతో రెండవ అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. 15 వేల పరుగుల మైలురాయిని చేరుకోవాలంటే మరో 443 పరుగులు అవసరం. మూడోది.. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకునే ఛాన్స్. 2026లోనే కోహ్లీ దీనిని సాధించవచ్చు. ప్రస్తుతం అతడు 623 ఇన్నింగ్స్‌లలో 27975 పరుగులు చేశాడు. కోహ్లీ కంటే ముందు కుమార సంగక్కర 28016 పరుగులతో ఉన్నాడు. ఈ రికార్డును అధిగమించడానికి కోహ్లీకి కేవలం 42 పరుగులు మాత్రమే అవసరం. న్యూజిలాండ్‌తో జరిగే 2026 తొలి మ్యాచ్‌లోనే ఘనత సాధించే అవకాశం ఉంది.

# ప్లేస్ కోసం కుస్తీ- ఇషాన్, పంత్, జురెల్‌లో ఛాన్స్ ఎవరికి దక్కేనో




న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా? లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా? అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాంజురెల్ జోరు మామూలుగా లేదుయువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరపున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ %ూ% క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది.పంత్ రికార్డు బాగున్నా ఫామ్ ఏది?రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్?కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్?గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్?పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్?లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది.ఇషాన్ కిషన్ ఊచకోతప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్?గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అదుతేమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కరా?టకపై ఆరో నంబర్?లో బ్యాటింగ్?కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్?గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడులెఫ్ట్ హ్యాండర్ అడ్వాంటేజా౯రత జట్టుకు మిడిల్ ఆర్డర్?లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్?కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అదుతేం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా 6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు.ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్?లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అదుతేమైన ఫామ్?లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్?గా లేదా బ్యాకప్?గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్?కు ఇషాన్ కిషన్?కే వికెట్ కీపర్?గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

# మీ పాలసీ ల్యాప్స్ అయ్యిందా మీకో సువరావకాశం




మీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పాలసీ ఏదైనా కారణం చేత నిలిచిపోయిన దాన్ని పునరుద్ధరించాలనుకుంటే ఈ వార్త మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆగిపోయిన వ్యక్తిగత పాలసీలను పునరుద్ధరించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జనవరి 1, 2026న ప్రారంభమైంది. మార్చి 2, 2026 వరకు కొనసాగుతుంది. ఈ రెండు నెలల్లో మీరు మీ పాత, నిలిచిపోయిన “నాన్-లింక్డ్” పాలసీలను తక్కువ ఖర్చుతో పునరుద్ధరించవచ్చు. భారీ ఆలస్య రుసుములతో భారం పడటం వల్ల ప్రజలు తరచుగా తమ పాలసీలను పునరుద్ధరించుకోవడంలో విఫలమవుతారు. ఈ కస్టమర్ సమస్యను గుర్తించి, %ూ×జ% ఈసారి ఆకర్షణీయమైన రాయితీలను అందించింది. నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లపై ఆలస్య రుసుములు 30% వరకు తగ్గిస్తోంది. గరిష్టంగా రూ.5,000 తగ్గింపు లభిస్తుంది. సూక్ష్మ బీమా పాలసీలు తీసుకున్న పేద వర్గాల వారికి, 100% ఆలస్య రుసుము మినహాయింపు అందుబాటులో ఉంది. అంటే వారు జరిమానాగా ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.చిన్న లోపం..ఖాతాలో రూ.40 కోట్లు.. రూ.1.75 కోట్ల లాభం..కట్ చేస్తే. ఈ 3 రకాల బ్యాంకు అకౌంట్లు జనవరి 1 నుంచి క్లోజ్‌క్లిష్ట పరిస్థితులు లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సకాలంలో ప్రీమియంలు చెల్లించలేకపోయిన పాలసీదారుల కోసం ఈ ప్రచారం అని స్పష్టం చేసింది. ప్రీమియం చెల్లింపు కాలంలో నిలిపివేసినా, కానీ ఇంకా మెచ్యూరిటీకి చేరుకోని పాలసీలను ఈ పథకం కింద పునరుద్ధరించవచ్చు. ఈ తగ్గింపు ఆలస్య రుసుముకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీని పునరుద్ధరించడానికి వైద్య లేదా ఆరోగ్య పరీక్ష అవసరమైతే ఎటువంటి రాయితీలు అందించవు. ప్రకారం.. పాలసీ యాక్టివ్‌గా ఉంటేనే బీమా పూర్తి ప్రయోజనం లభిస్తుంది. పాలసీ యాక్టివ్‌గా ఉంటే మరణ ప్రయోజనం లేదా ఇతర మెచ్యూరిటీ ప్రయోజనాలను పొందడం కష్టమవుతుంది. మీ రిస్క్ కవర్‌ను పునరుద్ధరించడానికి ఈ ప్రచారం ఒక అదుతేమైన మార్గం. మీకు ల్యాప్స్ అయిన పాలసీ ఉంటే ఈ ప్రత్యేక తగ్గింపు పొందడానికి మీ సమీపంలోని బ్రాంచ్‌ను సందర్శించండి ఏజెంట్‌ను కలవండి. ఈ అవకాశం మార్చి 2, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని గుర్తించుకోండి.

# 2026లో బంగారం కంటే వెండి దూసుకుపోతుందా ఇన్వెస్టర్లు గమనించాల్సిన విషయాలు!




కేంద్ర బ్యాంకులు, ముఖ్యంగా ఫెడ్, వడ్డీ రేట్లను తగ్గించడం, ప్రపంచ ఉద్రిక్తతలపై అనిశ్చితి, మార్కెట్లో వెండి విలువను భారీగా పెంచాయి. ఇది ప్రస్తుతం బంగారం, కార్పొరేషన్ తర్వాత ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. రాబడి పరంగా వెండి, బంగారాన్ని అధిగమిస్తుం ది. ఇది సంవత్సరంలో 75 శాతం కంటే ఎక్కువ రాబడిని రూ.78,950 నుండి రూ.1,38,217 వరకు అందించింది. వెండి ప్రస్తుతం ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. 2026లో పెట్టుబడిదారులు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి ఈ ట్రెండ్‌లు తెల్ల లోహంలో మీ పెట్టుబడి లక్ష్యాలను ప్లాన్ చేసుకోవడంలో మీకు సహాయపడతాయి.167 శాతం- మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ఈ సంవత్సరం ఇప్పటివరకు రికార్డు స్థాయిలో పెరిగింది. డిసెంబర్ 31, 2024న రూ. 95,400గా ఉన్న వెండి ఈ సంవత్సరం డిసెంబర్ 29, 2025న రూ. 2,54,100కు పెరిగింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు స్పాట్ మార్కెట్‌లో వెండి ధర డిసెంబర్ 24, 2024న %వి%29 కంటే కొంచెం ఎక్కువగా ఉండగా, డిసెంబర్ 29, 2025న దాదాపు 83కి పెరిగింది.దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో ఎంతో తెలుసా?ఈ లోహం పారిశ్రామిక ఆస్తిగా కీలక పాత్ర పోషించడం వల్ల ఈ తెల్ల లోహం రికార్డు స్థాయిలో ధరల పెరుగుదలకు దారితీసింది. కేంద్ర బ్యాంకులు, ముఖ్యంగా ఫెడ్, వడ్డీ రేట్లను తగ్గించడం, ప్రపంచ ఉద్రిక్తతలపై అనిశ్చితి, మార్కెట్లో వెండి విలువను భారీగా పెంచాయి. ఇది ప్రస్తుతం బంగారం,ా౯ర్పొరేషన్ తర్వాత ప్రపంచంలో మూడవ అత్యంత విలువైన ఆస్తులలో ఒకటి. రాబడి పరంగా వెండి, బంగారాన్ని అధిగమిస్తుంది. ఇది సంవత్సరంలో 75 శాతం కంటే ఎక్కువ రాబడిని రూ.78,950 నుండి రూ.1,38,217 వరకు అందించింది.2026 సంవత్సరంలో పెట్టుబడిదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?వెండి ధరలను ఏ ఆర్థిక ధోరణులు ప్రభావితం చేస్తాయి? కేంద్ర బ్యాంకుల వడ్డీ రేటు నిర?యాలు, ప్రపంచ ఉద్రిక్తతలు తెల్ల లోహం విలువను ఎలా ప్రభావితం చేస్తాయి? ఈ మూడు ప్రధాన ఆర్థిక ధోరణులు వెండిని పూర్తిగా మార్చేస్తాయి. ముఖ్యంగా సౌర, విద్యుత్, విద్యుత్ వినియోగ వస్తువులు, గ్రిడ్ పెట్టుబడులు పారిశ్రామిక డిమాండ్‌ను నిర్మాణాత్మకంగా బలంగా ఉంచుతాయని ఆగ్‌మాంట్‌లోని పరిశోధనా విభాగాధిపతి రెనిషా చైనాని అంచనా వేస్తున్నారు.ద్రవ్య విధానం సడలింపుతో ప్రపంచ వృద్ధి మందగించడం. ఇది నిజమైన వడ్డీ రేట్లను తగ్గిస్తుంది. విలువైన లోహాలకు మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా చైనా ఎగుమతి నియంత్రణలు, అమెరికా క్లిష్టమైన-ఖనిజ విధానాలు సరఫరాలను దెబ్బతీస్తాయి.రాస్ మాక్స్వెల్ ప్రకారం, 2026 లో బంగారం నేరుగా అప్‌ట్రెండ్‌లో కాకుండా ఒక రేంజ్‌లో ట్రేడ్ అవుతుందని భావిస్తున్నారు. ధరలు ఔన్సుకు3,900 మరియు 5,000 మధ్య ఉంటాయని అంచనా. ప్రపంచ ఉద్రిక్తతలు లేదా ఆర్థిక సంక్షోభాలు తీవ్రమైతే, అవి ఈ స్థాయి కంటే పైకి కూడా పెరగవచ్చు. 2026లో వెండి బంగారం కంటే ముందుండటానికి ప్రధాన కారణాలు పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల (సోలార్, %జుఎ%లు, ఎలక్ట్రానిక్స్), నిరంతర సరఫరా కొరత, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల కోతలు, అలాగే ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు. పెట్టుబడిదారులు గమనించాల్సిన 7 ధోరణులు ఉన్నాయి. గ్లోబల్ ఎనర్జీ ట్రాన్సిషన్, ద్రవ్య విధాన సడలింపు, డీ-గ్లోబలైజేషన్, సరఫరాలలో అడ్డంకులు, ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్, నిరంతర సరఫరా లోటు, అధిక అస్థిరత ఉన్నాయి.

# అప్పట్లో 5 పైసలే లక్షను రూ 6 కోట్లు చేసిన లచ్చిందేవి స్టాక్




స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని మ్యాజిక్స్ జరుగుతుంటాయి. అప్పట్లో కేవలం 5 పైసలు మాత్రమే ఉన్న ఒక షేర్, కేవలం ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. అదే ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్. ఒకప్పుడు చిల్లర నాణెం విలువ కూడా లేని ఈ స్టాక్, నేడు మల్టీబ్యాగర్‌గా మారి లక్షాధికారులను కోటీశ్వరులుగా మార్చేసింది. ఆ అదుతే ప్రయాణం తాలూకు విశేషాలు చూస్తే కచ్చితంగా కళ్లు చెదరాల్సిందే.5 ఏళ్ల క్రితం (2020-21) ఈ షేర్ ధర కేవలం రూ. 0.05 (5 పైసలు)గా ఉంది. అయితే, ఇందులో ఆనాడు ఓ వ్యక్తి రూ.1,00,000 (లక్ష) పెట్టుబడి పెట్టి వదిలిస్తే.. ప్రస్తుతం (2025-26) ఈ షేర్ ధర విలువ రూ. 30.00లుగా మారింది.అంటే సదరు వ్యక్తి పెట్టిన రూ. 1 లక్ష పెట్టుబడి ఏకంగా రూ. 6,00,00,000 (6 కోట్లు)గా మారేదన్నమాట.గమనిక: ఇది కేవలం షేర్ ధర పెరగడమే కాకుండా, మధ్యలో కంపెనీ ప్రకటించే స్టాక్ స్ప్లిట్స్‌షేర్ల వల్ల కలిగే ప్రయోజనం కూడా ఉందని గమనించాలి. ఆసక్తికరమైన విషయాలుఅనూహ్య వృద్ధి: ఈ కంపెనీషేర్ విలువ ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా మెరుగుపడటంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది.వ ల్టీబ్యాగర్ ప్రయాణం: 2023-24 కాలంలో ఈ స్టాక్ వరుసగా అప్పర్ సర్క్యూట్లను తాకుతూ వార్తల్లో నిలిచింది.ఇన్వెస్టర్లు నేర్చుకోవాల్సిన పాఠాలు:1. ఓపికే పెట్టుబడి: 5 పైసల వద్ద ఉన్నప్పుడు కొన్న ఇన్వెస్టర్లు, మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు భయపడకుండా ఐదేళ్ల పాటు హోల్డ్ చేయడం వల్లే ఈ స్థాయిలో లాభాలు పొందారు.2. పెన్నీ స్టాక్ రిస్క్: ఇలాంటి లాభాలు చూసి అన్ని పెన్నీ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. 100 పెన్నీ స్టాక్స్‌లో ఒకటి మాత్రమే ఇలాంటి ‘మల్టీబ్యా గర్’ అవుతుంది, మిగిలినవి కనుమరుగయ్యే అవకాశం ఉంది.ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక

3. ఫండమెంటల్స్ ముఖ్యం: కంపెనీ అప్పులు తీర్చుకుంటూ, లాభాల పయనిస్తుంటేనే ఆ స్టాక్ ఎక్కువ కాలం రాణిస్తుంది.ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ కథ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక అదుతేం. సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తించి, మొండిగా వేచి ఉంటే మార్కెట్ కల్పవృక్షంలా మారుతుందని ఈ షేర్ నిరూపించింది. అయితే, కొత్త ఇన్వెస్టర్లు ఇలాంటి పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

ఆదివారం,
జనవరి 04, 2026

నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక






## కన్నడనాట 'మార్క్' సెన్సేషన్.. బాక్సాఫీస్ వద్ద 'క్వీన్ ఆఫ్ మార్క్' దీప్శిఖ చంద్రన్ హవా!



ప్రస్తుతం కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో 'మార్క్' సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటూ అద్భుతమైన వసూళ్లను రాబడుతోంది. ఈ సినిమా సాధిస్తున్న భారీ విజయంలో హీరోయిన్ దీప్శిఖ చంద్రన్ పోషించిన పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది.ప్రేక్షకుల మనసు గెలిచిన దీప్శిఖసినిమా చూసిన ప్రేక్షకులు దీప్శిఖ చంద్రన్ నటనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా ఆమె అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, నటన చూసి థియేటర్లలో ఈలలు, చప్పట్లతో హోరెత్తిస్తున్నారు. సాధారణంగా యాక్షన్ సినిమాల్లో హీరోయిన్ల ప్రాధాన్యత తక్కువగా ఉంటుందనే వాదనను చెరిపివేస్తూ, దీప్శిఖ తన నటనతో సినిమాకు పెద్ద ఎసెట్‌గా నిలిచారు. ఈ సినిమాలో దీప్శిఖ చేసిన యాక్షన్ బ్లాక్స్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, రిస్కీ స్టంట్స్ మరియు పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌తో మెప్పించడంతో సోషల్ మీడియాలో ఆమెను "మార్క్ క్వీన్", "క్వీన్ ఆఫ్ మార్క్" అంటూ నెటిజన్లు ఆకాశానికెత్తుతున్నారు.పాజిటివ్ మౌత్ టాక్‌తో కన్నడ మార్కెట్‌లో 'మార్క్' బ్లాక్‌బస్టర్‌గా దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన విజయం దీప్శిఖ చంద్రన్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోనుంది. ఆమెకు పెరుగుతున్న ఈ ఆదరణను చూస్తుంటే, రానున్న రోజుల్లో ఆమె మరిన్ని భారీ ప్రాజెక్టులలో కనిపించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, 'మార్క్' సినిమాతో దీప్శిఖ చంద్రన్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని కన్నడ ప్రేక్షకులకు కొత్త క్రష్‌గా మారిపోయారు.

### మన శంకరవరప్రసాద్ గారు

## పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.

## నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు

### అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి



ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.

## విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో

### • గాంధీ టాక్స్ ..మూకీ డ్రామా

భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్దార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు. మాటలు లేని ఈ సినిమాలో సంగీతమే ప్రాణం. అందుకే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత, మ్యూజిక్ మాస్టో ఏఆర్ రెహమాన్ అద్భుతమైన స్వరాలను అందిస్తున్నాడు. కిషోర్ పి. బేలేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజీవ్రాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## రజనీతో కమల్ మూవీ



### - డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.